# దేశ ప్రగతికి మన్మోహన్ సింగ్ అందించిన సేవలు మరువలేనివి - బొర్రా కిరణ్

● మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**మైలవరం,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశ ప్రగతికి అందించి న సేవలు మరువలేనివని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు.మైలవరం పట్టణంలోని బోస్ బొమ్మ సెంటర్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి కిరణ్ మన్మోహన్ సింగ్ మృతిపట్ల సంతాపం తెలియజేసి ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం బొర్రా కిరణ్ మాట్లాడుతూ ఆర్థిక మేధావి మరణం దేశానికి తీరని లోటని అన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించిన ఘనత మన్మోహన్ సింగ్ దే అని,ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. 1991లో మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చా యన్నారు.నరేగా చట్టం ద్వారా పేదలకు ఉపాధి చూపించారని, ఆర్టీఐ చట్టం ద్వారా సమాచార విప్లవానికి బీజం వేశారని వెల్లడించారు.ఆర్థిక రంగంలో మన్మోహన్ సింగ్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి పేదలకు అండగా నిలిచారని అన్నారు.మన్మోహన్ సింగ్ 1991-96 కేంద్ర ఆర్థిక మంత్రిగా 1998-2004 రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా, రెండు సార్లు ప్రధాన మంత్రిగా పనిచేశారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతురాజు ఏసు దాస్, శీలం రామకృష్ణ,దోసపాటి గిరి కుమార్, పిట్టల నాగేశ్వరరావు, అన్నవరపు దుర్గారావు, బండి చంటి , చెరుకు ఆనందరావు,శ్రీరామ గోవర్ధన్, ఉప్పుతల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు



**మైలవరం, డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న సంధ్యారాణి, సంతోష్ కుమార్ లు దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు.కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న సంతోష్ కుమార్ ఈ నెల 28 నుంచి సెంట్రల్ యూనివర్సిటీ, తమిళనాడు లో జరుగుతున్న సౌత్ జోన్ ఇంటర్ యూని వర్సిటీ పురుషుల ఖో ఖో పోటీలకు,అలాగే డిసెంబర్ 29 నుంచి కేరళ లోని యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ లో నిర్వహించే మహిళల దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయ ఖో ఖో పోటీలకు బిఎస్సి రెండో సంవత్సరం చదువుతున్న సంధ్యారాణి ఎంపిక కావడం జరిగిందని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి తెలియజే శారు. వీరిద్దరూ కళాశాల నుంచి మెరుగైన ప్రతిభ కనపరిచి కృష్ణ యూనివర్సిటీ మచిలీపట్నం వారి తరపున అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు వెళ్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఇల్లా రవి మాట్లాడుతూ డా.లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగే ఖో ఖో పోటీలలో పాల్గొని కళాశాలకు, కృష్ణ యూనివర్సిటీకి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భం గా పోటీలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వైసీపీ ఆందోళన



**కాకినాడ, డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం హయాంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోనే పెంచిన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వైసీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. శుక్రవారం నగరంలో ఉన్న వైసీపీ కార్యాలయం నుంచి రామారావు పేటలో ఉన్న విద్యుత్ కార్యాలయం ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజారంజక పాలన అందించిందన్నారు విద్యుత్ చార్జీలు పెంచడం ప్రజలపై బారాలు వేయడమేనన్నారు. సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు రేట్లు పెంచమని చెప్పి నిత్యావసరాలు, కరెంట్ చార్జీలు పెంచడం ఏంటని ప్రశ్నించారు. తమ పార్టీ అధ్యక్షుడు జగన్ సీఎంగా ఉన్న సమయంలో 9గంటలు నిర్విరామంగా ఎక్కడా కరెంట్ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేశారని తెలిపారు. చంద్రబాబు చెప్పేది ఒకటైతే చేసేది మరొకటన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారం చేజిక్కించుకుని కేవలం తాను, తన మనుష్యులు బాగుకోసం ఎటువంటి కుట్రకైనా సిద్ధం అవుతారని దీనిలో భాగంగా అమరావతి నిర్మాణం పనులు చేపట్టుతున్నారని ఆరోపించారు. భవిష్యత్తె చంద్రబాబు, ఆయన మనుష్యులు క్లారిటీగా ఉన్నారని ప్రజలకే బాబు పాలనపై క్లారిటీ లేదని కన్నబాబు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖ రరెడ్డి, కుడా ఛైర్మన్ రాగిరెడ్డి చంద్ర కళాదీప్తి, మాజీ కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ శాఖ ఎస్ఇ ప్రసాద్కు వినతి పత్రాన్ని అందజేశారు.

# ఎస్ఎస్సీ జిడి ఫలితాల్లో శ్యామ్ విద్యార్థుల ప్రతిభ




**కాకినాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వ రక్షణ బలగాలకు సంబంధిచిన ఎస్ఎస్సీ జీడి 2024 ఫలితాలలో శ్యామ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ నెల 13న విడుదల చేశారు. ఇందులో కాకినాడ శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు 243కు పైగా ఉద్యోగాలు సాధించి విజయఢంకా మోగించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు వారి తల్లిదండ్రులకు శ్యామ్ ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో సన్మాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఛైర్మన్ జి శ్యామ్, డైరెక్టర్/అన్విత పబ్లికేషన్ చీఫ్ ఎడిటర్ శైలజా శ్యామ్,ఫిజికల్ డైరెక్టర్లు,అధ్యాపక బృందం, ఉద్యోగం సాధించిన అభ్యర్థులతో పాటు,ప్రస్తుతం కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఇటీవల రాజ్యసభ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ను హైదరాబాద్ బీసీ భవన్ లో కలిసి అఖిల భారత యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తరపున శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, చిత్రంలో ఏపీ యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల నాగేశ్వర రావు యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యలగాల నూకనమ్మ, డొక్కు సుబ్బారావు తదితరులు

–హైదరాబాద్,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :

# కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపిన చంద్రబాబు

● జోగి రమేష్ లికరెంటు చార్జీల పెంపుతో ఏపి అంధకారంలో ఉంది ● ఎస్సీ , ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కొనసాగించాలి

● గృహ వినియోగదారులపై మోపిన రూ.15,485.36 కోట్ల చార్జీల బాదుడును వెనక్కి తీసుకోవాలి ● "పోరుబాట"లో మాజీ మంత్రి జోగి రమేష్






**మైలవరం,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరునెలలు తిరగకముందే కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపారు అని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ జోగి రమేష్ అన్నారు.కరెంటు చార్జీల బాదుడు పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ "పోరుబాట" కార్యక్రమంలో భాగంగా విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ జోగి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మైలవరం పట్టణ శివారు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వైయస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జోగి రమేష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వేములకొండ తిరుపతిరావు, అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పామర్తి శ్రీనివాసరావు, మైలవరం ఏఎంసీ మాజీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి తదితర నాయకులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ఎలక్ట్రికల్ ఏఇ రమేష్ కి వినతిపత్రం అందించారు. అనంతరం మాజీ ప్రధానమంత్రి దివంగత నేత మన్మోహన్ సింగ్ కి వైసీపీ తరుపున సంతాపాన్ని తెలియజేశారు. జోగి రమేష్ మాట్లాడుతూ కరెంటు చార్జీల పెంపును కూటమి ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించు కోవాలని లేనియెడల మా పోరాటం ఆగదన్నారు. ఆరు నెలల చంద్రబాబు పాలన చెత్త పాలన ను తలపిస్తుందని విమర్శించా రు.కరెంటు చార్జీల పెంపు పేరుతో రూ.15,485.36 కోట్ల భారాన్ని మోపి ప్రజల నడ్డివిరిచారని దయబెట్టారు. తల్లికి వందనం పథకాన్ని తుంగలో తొక్కారని,రైతు పెట్టుబడి సాయం డబల్ చేస్తానన్న చంద్రబాబు ఆ ఊసే లేదన్నారు.ఇది కాక చేయూత,కాపు నేస్తం, ఆసరా లేదని,డ్వాక్రా అక్క చెల్లెమ్మలను పట్టించుకోలేదన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ లేదని ఫీజులు కట్టాలంటూ చాలా కాలేజీల యాజమా న్యాలు టీసీలు ఇచ్చి పంపిస్తామని విద్యార్థుల పై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.ఆరు నెలల్లోనే తిరుగుబాటు మొదలైందని వైసీపీ పార్టీ శ్రేణులు ఉప్పెనల రోడ్డుపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నా రు.జగనన్న సీఎం గా ఉంటే క్రిస్మస్, సంక్రాంతి,రంజాన్ వంటి పండుగలు ఆనందంగా జరుపుకునేవాళ్ళమని నేడు ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు.ప్రజల పక్షాన పోరాటం చేసేది ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలను ఉపసంహరించుకో వాలని,విద్యార్థులకు ఫీజులు చెల్లించాలని ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు కొనసాగిం చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జి.కొండూరు ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ, మైలవరం ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి ,విజయవాడ రూరల్ ఎంపీపీ లక్ష్మి ప్రసన్న, జి.కొండూరు మండలం జడ్పీటీసీ మందా జక్రదరరావు,చామల సీతారామిరెడ్డి (సీతారెడ్డి),చిలుకూరి రామిరెడ్డి మైలవరం నియోజకవర్గం లోని వివిధ మండలాల నుంచి పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరెంటు బిల్లులు చూస్తే షాక్ కొడుతున్నాయి - అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి



అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి

కరెంటు బిల్లులు చూస్తే షాక్ కొడుతున్నాయని రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. వార్తా ప్రభ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు కరెంటు బిల్లులు కట్టలేని పరిస్థితిలో కొట్టుమిట్టు లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో కరెంటు చార్జీలను తగ్గిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక ఆర్నెల్లలోనే రూ.15,485.36 కోట్ల భారాన్ని ప్రజలపై మోపిన సీఎం చంద్రబాబు సర్కారుపై వైయస్ఆర్సీపీ సమరభేరి మోగించిందన్నారు.ప్రజలకు అండగా నిలుస్తూ కరెంటు చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఇచ్చిన పిలుపుతో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి నిరసన తెలియజేయడం జరిగిందన్నారు.

# ఇదేం బాదుడు..??

● విద్యుత్ చార్జీల పెంపుపై వైసిపి నిరసన






**పెడన,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** ఎన్నికలకు ముందు చెప్పిన దానికి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని వైసిపి పెడన నియోజకవర్గం సమన్వయ కర్త ఉప్పాల రాము ధ్వజమెత్తారు. బాదుడే బాదుడు అని అప్పట్లో వైసీపీ ప్రభుత్వం ను విమర్శించిన టిడిపి నాయకులు ఈ బాధుడికి ఏమి సమాధానం చెప్తారని రాము ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచిన నేపథ్యం లో అందుకు నిరసన వ్యక్తం చేస్తూ నియోజకవర్గ వైసిపి ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్తు సబ్స్టేషన్ వద్ద శుక్రవారం నాడు వైసీపీ నాయకులు ఆందోళన నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము నేతృత్వంలో నాలుగు మండలాల నుంచి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై నిరసన వ్యక్తం చేశారు. 15 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజల నెత్తిన భారాన్ని మోపిన ఈ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేస్తుందని రాము విమర్శించారు. పెంచిన చార్జీలను తగ్గించేవరకు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నాయకులు ట్రాన్స్కో ఏ ఈ కి వినతి పత్రాన్ని అందజేశారు.వైసీపీ నాయకులు మైలా రత్నకుమారి రాజులపాటి అచ్యుతరావు కొండవీటి నాగబాబు గరికపాటి రామానాయుడు పెదబాబు బందారుమల్లి సంగా మధుసూదన్ రావు మలిశెట్టి రాజబాబు కటకం ప్రసాద్ పిన్నింటి మహేష్ మాదాసు బాబురావుబళ్ళ గంగయ్య గౌరిపర్తి రవికుమార్ తిరుమానిశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత ఎస్ ఆర్ డి కార్యాలయం నుంచి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు.

# పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు 20 శాతం పదోన్నతులలో వాటా కల్పించాలి..

● నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**విజయవాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** బోధ నేతర సిబ్బందికి బోధనా రంగంలో పదోన్నతులు ఇచ్చినట్లు పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు కూడా 20 శాతం పదోన్నతులు పంచాయతీరాజ్ శాఖ మరియు ఇతర ప్రభుత్వ శాఖల్లో కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు లేఖ ద్వారా కోరారు. 1993 నుండి విద్యారంగం లో అత్యంత కీలకంగా ఉన్న ఇంటర్మీడియట్ బోధనలో 10% కోటాను అర్హత ఉన్న బోధనేతర సిబ్బందికి పదోన్నతిని కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు 302లో పేర్కొన్న విధంగా ప్రభుత్వం కల్పించడం జరిగింది అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు 223 ఆధారంగా ప్రభుత్వం 2008 నుండి 90% ఇంటర్మీడియట్ బోధనకు డైరెక్టర్ రిక్రూట్మెంట్ గాను కేవలం 10 శాతం పదోన్నతులు బోధనేతరులకు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో పని చేసే ఆరు లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో అత్యంత ప్రతిభ కలిగిన కనీస అర్హతతో పాటుగా ప్రొఫెషనల్ డిగ్రీ ఉన్న అత్యంత ప్రతిభవంతులు పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు గా గుర్తించవలసిన అవసరం ఉందని తెలిపారు. మొత్తం ఉద్యోగులలో 25% వాటాగా ఉన్న పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు గత 30 సంవత్సరాల నుండి ఎలాంటి పదోన్నతులకు నోచుకోకుండా ఉన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాము అన్నారు. పైన పేర్కొన్న ప్రభుత్వ ఉత్తర్వు ల ఆధారంగా బోధనా రంగంలోనే బోధ నేతరులకు ప్రభుత్వం పదోన్నతులు కల్పిస్తున్న విషయాన్ని తమరికి తెలియజేసుకుంటూ, అత్యంత అనుభవం, అర్హతలు కలిగి ఉన్న పంచాయతీరాజ్ ఉపాధ్యాయులను వారి సంఖ్య ఆధారంగా పంచాయతీరాజ్ శాఖలోనూ, మరియు ఇతర ప్రభుత్వ శాఖలలో బోధనేతర పోస్టులలో పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ ఉన్నాము అన్నారు. తమ యొక్క విజ్ఞప్తి రాష్ట్ర పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల అందరి కోరికగా, చిరకాల వాంఛ గా తమరి దృష్టికి తీసుకువస్తూ పై సూచనలను పరిశీలించి మాకు బోధనేతర రంగంలో పదోన్నతులు కల్పించడానికి గల అవకాశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నాము అన్నారు.

# విద్య,వైద్య,ఆధ్యాత్మిక సేవలకు 150 ఏళ్ళు:చైర్మన్ డాక్టర్ .ముత్తాబత్తుల రత్న కుమార్

## ఘనంగా సిబిసిఎన్ సి వజ్రోత్సవ వేడుకలు

**కాకినాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** 150 సంవత్సరాలుగా సిబిఎం ఆధ్వర్యంలో విద్యా, వైద్య, ఆధ్యాత్మిక సేవలు అందించడం జరుగుతుంది ఆ సంస్థ చైర్మన్ డాక్టర్.ముత్తాబత్తుల రత్నకుమార్ అన్నారు.సిబిఎం, సి.బి.సి.ఎన్.సి సంస్థ ప్రాంగణంలో చైర్మన్ డాక్టర్ రత్నకుమార్ ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు తనయుడు మోహన్ వర్మ విచ్చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 150ఏళ్ళుగా సిబిఎం సి.బి.సి.ఎన్.సి సంస్థల ద్వారా విద్య వైద్య ఆధ్యాత్మిక సేవలు అందించడం అభినందనీయం అన్నారు.ఇటువంటి వేడుకల్లో తాను పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని మోహన్ వర్మ అన్నారు. కాకినాడ సి.బి.సి.ఎన్.సి ఆవరణలో సిబిఎం 150 వసంతాల వేడుకలు, సి.బి.సి.ఎన్.సి 75 వసంతాల వేడుకలను సి.బి.సి.ఎన్.సి చైర్మన్ డాక్టర్ ముత్తాబత్తుల రత్నకుమార్, ప్రిన్సిపాల్ క్రాంతి రేఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల ఉన్నత విద్య కోసం సిబిఎం సంస్థలు కృషి చేయడం జరుగుతుందని,ఈ సంస్థల ద్వారా లక్షల మంది లబ్ది పొందారని తెలిపారు.అదేవిధంగా సిబిఎం సంస్థకు దేశవ్యాప్తంగా ఒక కోటి 60 లక్షల మంది సభ్యత్వాలు కలిగి ఉన్నారన్నారు.నిత్యం పలు సేవా కార్యక్రమాలతో పాటు పేదలకు విద్యా,వైద్య, ఆధ్యాత్మిక సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుకుమార్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి-సోహైల్ అహ్మద్

● పొందుగల గ్రామ పరిధిలో మామిడి తోటల పరిశీలించిన ఉద్యాన అధికారి





**మైలవరం,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఇంచార్జి ఉద్యాన అధికారి సోహైల్ అహ్మద్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మైలవరం మండలం లోని పొందుగల గ్రామ పరిధిలో రైతులతో కలిసి మామిడి తోటలను పరిశీలించారు.మామిడి తోటలు పూమొగ్గ దశ, పచ్చిపూత దశ మరియు పూత దశలో వున్నదృష్ట్యా ఇప్పుడున్న పరిస్థితులలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు తెలియజేశారు. వాతావరణ పరిస్థితులు (మబ్బులు లేదా ముసురుతో కప్పబడిన వాతావరణం) వలన రసం పీల్చే పురుగుల ఉధృతి మరియు తెగుళ్ళ ఉధృతి అధికం అయ్యే అవకాశం వుందన్నారు.రైతులందరూ తాము ఏదైతే సూచించామో వాటిని పాటించి చీడ పీడలను నివారించుకోవాలని కోరారు.మామిడి తోటలు పూమొగ్గ దశలో ఉన్నట్లయితే తేనె మంచు పురుగులు, పక్షికన్ను తెగులు, బూడిద తెగులు నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ మరియు క్లోరోథలోనిల్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు.మామిడి తోట పచ్చిపూత దశలో వున్నట్లయితే తేనె మంచు పురుగు, పక్షికన్ను తెగులు మరియు బూడిద తెగులు నివారణకు థయామిథాక్సమ్ 0.5 గ్రా. లేదా బుప్రోఫెజిన్ 1.5 మి.లీ మరియు హెక్సాకోనజూల్ 2 మి.లీ లేదా కార్బండజిమ్స్ ం మాంకోజెబ్ కలిపి 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఫీల్డ్ కోఆర్డినేటర్ బి.వంశీ మాట్లాడుతూ మామిడికి బీమా కోసం ప్రీమియం చెల్లించవలసిన ఆఖరి తేదీ ఈనెల 31 తో ముగుస్తుందని తెలిపారు రైతులు వెంటనే ప్రీమియం చెల్లించినట్లయితే వాతావరణ మార్పులు మరియు ప్రకృతి వైపరీత్యాలనుంచి మామిడి తోటలకు బీమా వర్తిస్తుందన్నారు.

# ఆధార్ సేవలు మరింత అందుబాటులో - ఎంపీడీవో చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నరసాపురం సచివాలయంతో పాటు విస్సన్నపేట చంద్రుపట్ల తాతకుంట్ల గ్రామ సచివాలయాల లో కూడా నిరంతర ఆధార్ సేవలు అందుబాటులోకి రానున్నాయని ఎంపీడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు. ఆధార్ చేర్పులు మార్పులు తప్పులు ఒప్పులు ఫోటో మార్పులు తదితర సేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. సుదీర్ఘకాలంగా మండలం లో ఒక్క నరసాపురం సెంటరే పని చేస్తుందని ఇకనుండి ఇతర సెంటర్ లు పని చేస్తాయని ఆయన చెప్పారు.

# ఎంపిపి గాంధీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం...



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల ప్రజా పరిషద్ కార్యాలయము నందు శుక్రవారం సర్వసభ్య సమావేశాని ఎంపిపి మార్క పూడి గాంధీ అధ్యక్ష తన నిర్వహించిన్నారు. ఈ సమావేశం లో ముందుగా డాక్టర్ మన్మోహన్సింగ్ మరణించిన నందున వారికీ ఘనంగా నివాల్లులు మరియు రెండు నిమిషములు మౌనం పాటించుట జరిగింది,ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ హాజరుకావడం జరిగింది. ఈ కార్యక్రమనికి ఎంపీడీ ఓ జి. శ్రీను , ఉపాధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ , మండల ఎంపీటీసీ సభ్యులు,సర్పంచులు,ఈ ఓ పి ఆర్ మరియు ఆర్ డి కె వి సుబ్బారావు,ఏ ఓ,కె సిద్ధారెడ్డి, మరియు గ్రామ పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఘనంగా కృతజ్ఞత సువార్త సభ..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు గ్రామంలోని సత్రం సెంటర్ లో రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు,ఏర్పాటు చేసిన కృతజ్ఞత సువార్త సభ కి శుక్రవారం భారీ సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్ని ఘనంగా నిర్వహించిన్నారు,ఈకార్యక్రమనికి ముఖ్య ప్రసంగికులు అంతర్జాతీయ సువార్తికులు మరియు కృప మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ మాథ్యూస్ పాల్గొని దేవుని యందు కృతజ్ఞత కలిగి ఉండడం అంటే అయన చేసిన మేలులకు గుర్తించుకొని ఇతరులకు సహాయ పడే మనసు, పక్క వారి పట్ల క్షమాగుణం, వారి అభివృద్ధి కొరకు క్రీస్తు నిమిత్తంమనంకోరికలు,ఆశలు వదులుకొని బ్రతకడమని ఆయన ప్రసంగించారు. అలాగే వైయస్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గం సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరావు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువారు సమస్త మానవాళి పాపపరిహార్థం కొరకు భూమి మీదకి వచ్చినారు అని ఆయన చూపిన త్రోవలో అందరూ నడవాలని తోటివారికి సహాయపడే గుణం కలిగి ఉండాలి అని తెలియచేశారు.ఈ కార్యక్రమం లో బిషప్ జాన్ విక్టర్ బాబు , మాజి జడ్పీటీసీ సభ్యులు చల్లా వైకుంఠరావు , నియోజకవర్గం పాస్టర్స్, వివిధ ప్రాంతాల నుండి తరిలివచ్చిన పాస్టర్స్ ఫెలో షిప్ సభ్యులు పాల్గొన్నారు.అనంతరం తన్నీ రు నాగేశ్వర రావు ను బత్తుల రామారావు శాలువ తో సత్కరించారు.

## భారత మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు.



**కూకట్ పల్లి,డిసెంబర్27(వార్తాప్రభ):** భారత దేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ హఠాన్మరణంతో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ లోని ప్రశాంత్ నగర్ లో ఏర్పాటు చేసిన మెన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక వ్యవస్థను ఒక గాడిన పెట్టిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నేత బందిగ నర్సింహ, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, కూకట్పల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం, బాలానగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్షాద్ సోను, ఎం.శ్రీనివాస్, నరేష్, ఆలీమ్, ఖాదర్, రుక్ మొద్దీన్, అక్రమ్, జమీర్, శంకర్ గౌడ్, సోహెల్, జమీల్, ముస్తఫా, లక్ష్మణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేత గాలి బాలాజీ



**కూకట్ పల్లి,డిసెంబర్ 27(వార్తాప్రభ)** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతమాత ముద్దబిడ్డ, ఆర్థిక సంస్కరణవేత్త మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాలమరణానికి చింతిస్తూ టెంపుల్ బస్ స్టాప్ వద్ద ఆయన చిత్రపటానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించిన.టిపిసిసి కార్యదర్శి గాలి బాలాజీ. ఈ సందర్భంగా గాలి బాలాజీ మాట్లాడుతూ ఆర్బిఐ డైరెక్టర్ గా, ఆర్.బి.ఐ గవర్నర్ గా,ఆర్థిక శాఖ కార్యదర్శి గా,ఆర్థిక మంత్రిగా,రాజ్యసభలో ప్రతిపక్ష నాయకునిగా,భారత దేశం ప్రధానమంత్రి గా కష్టకాలం లో ఇ దేశాన్ని ఆర్థిక మంధ్యం నుండి ఆర్థిక అభివృద్ధివైపు పరుగులు పెట్టించిన మార్గదర్శకుడు, నిరాడంబారుడు,నిస్వార్థపరుడు అని అన్నారు.ఈ కార్యక్రమం లో టి పి సి సి కార్యదర్శి గాలి బాలాజీ, రామారావు, సాంబశివరావు, వెంకటేశ్వర్రావు, రాజేష్ గౌడ్,పి అర్ నాయుడు, మణి గౌడ్, లడ్డు సాయి, 114 యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భార్గవ్, శివ, షణ్ముఖ సాయి, అంజి, ప్రసాద్ మరియు టీజీ ఆర్టీసీ డ్రైవర్స్, కండక్టర్స్, మరియు కంట్రోలర్స్ స్వచ్ఛందంగా పాల్గొని మహనీయునికి నివాళులు అర్పించారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

"మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు"
వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్






**అడ్డగూడూరు : డిసెంబర్ 27( వార్త ప్రభ)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో అడ్డ గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాచకొండ రమేష్ మాట్లాడుతూ.. భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, పది సంవత్సరాలు భారతదేశ ప్రధానమంత్రిగా ఎనలేని సేవలందించారన్నారు. ఇలాంటి గొప్ప నాయకుని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వల్లంబట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, గూడెపు పాండు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేఖల సోమయ్య, పిల్లి సోమయ్య, గూడెపు నాగరాజు, కడారి రమేష్, గూడెపు బాబు,మారిశెట్టి మల్లేష్, కప్పల రాజేష్, నాగులపల్లి రమేష్,పూల పెల్లి రాజశేఖర్ రెడ్డి, ఎండి షకిల్ ,మందుల వెంకటేష్,మహేందర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి సంతాపం

**హుస్నాబాద్ డిసెంబర్ 27 ( వార్త ప్రభ):** హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా దేశంలో నూతన ఆర్థిక సరళీకరణ విధానాలను తీసుకువచ్చి దేశాభివృద్ధికి ఎంతో కృషి చేశారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు.

## సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథం లో నడిపిన అద్వితీయ నేత మన్మోహన్ సింగ్-బిజెపి నేత రవికుమార్ యాదవ్ ఘన నివాళి



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 27 (వార్తాప్రభ):** కొండాపూర్ మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నాయకుల, కార్యకర్తల సమక్షంలో భారతదేశ మాజీ ప్రధాని కీర్తిశేషులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ.ఈ సందర్భంగా బిజెపి నేత రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు.దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో ఆయన కీలక పాత్ర పోషించాలని దేశానికి ఆయన చేసిన సేవ,రాజకీయ జీవితం వినియంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు.పార్టీలకతీతంగా ఎవరెన్ని విమర్శలు చేసిన మౌనంగా తన పనిని తాను చేసుకుంటూ అంతే మౌనంగా తన జీవన ప్రస్థానానికి వీడ్కోలు పలికారని చింతిస్తూ.ఆనాడు ఆయన ప్రవేశపెట్టిన సమాచార హక్కు చట్టం ఆర్ టీ ఏ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన గ్రామీణ ఉపాధి హామీ పథకం,జాతీయ ఆహార భద్రత చట్టం,విద్య హక్కు చట్టం,ప్రతి పౌరునికి ఆధార్ ఆధార్ గుర్తింపు కార్డు ఉండాలని సదుద్దేశంతో ఎన్నో సంస్కరణలు తెచ్చి మంచి పేరు ప్రతిష్టలు గడించిన, ఆనాటి ప్రధాని వాజ్ పాయ్ ప్రవేశపెట్టిన స్వర్ణ చతుర్భుజి వంటి కార్యక్రమాలను మన్మోహన్ సింగ్ సర్కార్ కొనసాగించింది అని కొనియాడుతూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు సాగర్,రాజు, రమేష్,కుమార్ యాదవ్ ,పద్మ, రేణుక,మహేష్, రాజు,ప్రదీప్,మహేష్,మధు,మనోజ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు

## భారత మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన..

### -మేయర్ శాంతి కోటేష్ గౌడ్,-డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,

**జవహర్ నగర్, డిసెంబర్, 26:(వార్తా ప్రభ)** భారతదేశ మాజీ ప్రధాని,ఆర్థిక సంస్కర్త మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తపరుస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించిన.మేయర్ శాంతి కోటేష్ గౌడ్,డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, జవహర్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లు, గొడుగు వేణు, కుతాడి సాయి,ప్రేమల శ్రీనివాస్, పానుగంటి బాబు, మనోధర్ రెడ్డి, బల్లి శ్రీనివాస్, కృష్ణా గౌడ్, మెట్టు వెంకన్న, కో-ఆప్షన్ సభ్యులు శ్వేతా ముఖేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంజుల గజ్వేల్ శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత నడికూడ రఘునాథ్ యాదవ్ కు సన్మానం

**షాద్ నగర్, డిసెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)** అంతర్జాతీయ సేవారత్న అవార్డు గ్రహీతను అఖిలభారత యాదవ మహాసభ షాద్ నగర్ తాలూకా నాయకులు స్థానిక యాదవ సంఘ కార్యాలయంలో నడికూడ రఘునాథ్ యాదవ్ ను ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం బలోపేతంతో పాటు... సమాజంలో ఎంతో కొంత మనం సంపాదించిన దాంట్లో సాయం చేయడంలోనే నిజమైన మానవత్వం కలిగి ఉంటుందని,నడికుడ రఘునాథ్ యాదవ్ చేస్తున్న సమాజ సేవకు తోడ్పాటును అందిస్తామని,వారు వేసే ప్రతి అడుగులకు మా యొక్క సహాయ సహకారాలు కల్పిస్తామని, ఇంతటి గొప్ప సేవా పురస్కారాన్ని అందుకోవడం నిజంగా షాద్ నగర్ నియోజకవర్గం యాదవులమంతా గర్వపడుతున్నామని అన్నారు. రఘునాథ్ యాదవ్ మున్ముందు బీద, మధ్యతరగతి కుటుంబాలకు సేవలందిస్తూ మరెన్నో అత్యున్నత పురస్కారాలు అందుకోవాలని కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నె నారాయణ యాదవ్,కొందుర్గు మండల అధ్యక్షులు బుయ్యని రవీందర్ యాదవ్,కాగుల పరంధాములు



యాదవ్,కాగుల రఘు యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్,ముట్పూర్ శివలింగం యాదవ్,తంగళ్ళపల్లి వెంకటేష్ యాదవ్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## మాజీ ప్రధాని డా.. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

- మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి



**దుండిగల్ డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగు నూరి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ గండి మైసమ్మ చౌరస్తాలో డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలో ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర యువ నాయకుల కిషోర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు రాము గౌడ్, యాదిరెడ్డి, బండ నరసింహ, మైసిగారి శ్రీనివాస్, జక్కుల మల్లేష్, పరశురాం గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఓబీసీ అధ్యక్షుడు కుమార్ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సదానంద్, పోచి మహేష్, కాంగ్రెస్ నాయకులు సాదు యాదవ్, ముత్యం రెడ్డి, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి



**తొర్రూర్ డిసెంబర్ 27 (వార్తా ప్రభ)** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సరికొత్త రెవిన్యూజిస్ట్ విధానానికి వ్యతిరేకంగా ఈనెల 28న పార్టీ కార్యకర్తలు జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఆలకుంట సాయన్న పిలుపునిచ్చారు శుక్రవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సంబంధిత సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పోస్టర్ను ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ రెవిన్యూజిస్ట్ వ్యతిరేకంగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అనేక సంవత్సరాలు అంతర్గతంగా పోరాడుతూ వస్తున్నారు ఇదే క్రమంలో విప్లవకారులు నటిస్తూ లో లోపల రెవెన్యూజిస్ట్ భావాలను ప్రదర్శిస్తున్నారని అన్నారు ఇలాంటి విప్లవకారులను ప్రజలు తిరస్కరిస్తారని వారి పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారని వారి కుటిల రాజకీయాలను ప్రజలు ఎండగట్టాలని కోరారు గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు తో వేలాది ఎకరాలు పంచిన చరిత్ర ఉంది ఇదేవిధంగా కార్మికులు కర్షకులు ప్రజల పక్షాన పోరాడిన ఘనత విప్లవ పార్టీది సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ప్రతిఘటన పోరాటాలను కొనసాగించాలని మునుముందుకు తీసుకెళ్లాలని ప్రజలు ప్రజాసామికవాదులు మేధావులు ఆలోచించి నయా రెవిన్యూజిస్ట భావాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో తొరూర్ డివిజన్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు జాటోత్ బిక్షపతి మరియు తొర్రూర్ మండల నాయకులు లింగాల లింగాచారి వల్లపు సాయిలు వెంకన్న మల్లయ్య శ్రీను దసురు రాములు తదితరులు పాల్గొన్నారు

## మంజూరీ సరే ..పనుల ప్రారంభమెప్పుడు..?

**హుస్నాబాద్ డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** నిధులు మంజూరీ చేసి నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించారా అంటూ అక్కన్నపేట మండల బీజేపీ గిరిజన మోర్చ మండల అధ్యక్షుడు రైనా నాయక్ ప్రశ్నించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ అక్కన్నపేట మండలంలోని పంతులు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బతండా నుంచి చెరువుకొమ్ము తండా వరకు 1.3 కి.మీ.లకు రూ.1.20 లక్షలు అక్టోబర్లో మంజూరీ చేసారన్నారు. ఇప్పటి వరకు కూడా రోడ్డు పనులను ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. తారు రోడ్డు లేక ప్రయాణం చేయడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృదే లక్ష్యం..

### -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్



**జవహర్ నగర్, డిసెంబర్, 27:(వార్తా ప్రభ)** 8వ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని డివిజన్ లో ఉన్న అన్ని కాలనీలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్తానని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ లోని పాపయ్య నగర్ కాలనీ లో కాలనీవాసుల సొంత నిధులతో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహకారంతో 5 లక్షల యుజిడి నిధులతో 170 మీటర్ల డ్రైనేజీ పైపులైన్ పనులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్ లోని సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తానని ఆయన తెలిపారు.

## మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు



**నిజాంపేట్ డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో డా. మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోల సంజీవ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ, సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, పండరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, కొలన్ జీవన్ రెడ్డి, ప్రసాద్, నాగి రెడ్డి, హరి, నాగరాజు, ఉస్మాన్, పిల్లి ఆంజనేయులు, రంగయ్య, షఫీ, భాస్కర్ రెడ్డి, కరణ్, తులసి, అరుణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** మన దేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతూ శుక్రవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్లో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీసెల్ అధ్యక్షులు జలీల్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ పాల్గొని అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముహమ్మద్ కాజా, మేకల ఎల్లయ్య , షేక్ బాబు మియా, పాషా, వాజిద్, నారాయణ, మజర్, సోహెల్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న గోవుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**వేములవాడ, డిసెంబర్ -27,(వార్తాప్రభ)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోవులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా చేశారు.

# ఎడిటోరియల్

## పేర్ని కోలుకోవడం కష్టమేనా..?

పేర్ని నాని.. రాజకీయాలు యూటర్న్ తీసుకున్నాయి. నిన్న మొన్నటి వరకు వైసీపీ మౌత్ పీస్‌గా మారి.. తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించి.. కూటమి సర్కారుపై నిప్పులు చెరిగిన పేర్ని.. ఇప్పుడు ఐపు, అజా లేకుండా పోయారు. తన సతీమణి జయసుధ పేరిట ఉన్న గోదాముల్లో రేషన్ బియ్యం మాయం కావడం.. దీనికి సంబంధించి సుమారు రెండు కోట్ల రూపాయల వరకు ప్రభుత్వానికి ఆయన సొమ్ములు చెల్లించడం తెలిసిందే. అయితే.. ఆ తర్వాత.. కూడా పేర్ని ఎక్కడా మీడియా ముందుకు రాలేదు. సీఐడీ అధికారులు దీనిపై కేసు నమోదు చేసిన విషయం.. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహ ర్ ఈ విషయాన్నిసీరియస్‌గా తీసుకోవడంతో పేర్నికి ఇప్పుడు దారులు కనిపించడం లేదు. నిన్న మొన్నటి వరకు.. వాళ్లు అవినీతి చేశారు. వీళ్లు బెల్టు షాపులు పెట్టారు.. అంటూ.. పేర్ని హడావుడి చేశారు. అయితే.. తన మెడకే ఇంత పెద్ద ఉచ్చు చిక్కుకుంటుందని ఆయన ఊహించ లేకపోయారు. దీంతో పేర్ని రాజకీయంగా డైల్యూట్ అయ్యారనే కామెంట్లు వినిపిస్తున్నాయి. అదే సమయంలో తన వారుగా ఉన్న కొందరు అధికారులను కూడా నాదెండ్ల తప్పించారు. ఇది మరింతగా పేర్నికి మైనస్ అయింది. ఈ పరిణామాలకు తోడు.. వైసీపీ నుంచి ఎలాంటి మద్దతు లభించలేదు. పైగా.. ఇప్పటి వరకు పేర్నిని పలకరించిన వారు ఉన్నారే తప్ప.. ఈ విషయంలో ఎవరూ ఆయనకు దన్నుగా నిలిచిన వారు కనిపించలేదు. ఇదిలావుంటే.. గతంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా పనిచేసిన.. కొడాలి నాని విషయంపైనా ప్రభుత్వం దృష్టి పెట్టింది. %బూశ్రీంశీ =ఘుఃఁ% - తెలంగాణ ఎప్పటికి రుణపడి ఉండే ఒకే ఒక్కడు పేర్ని వ్యవహారంలో కొడాలి పాత్ర ఉందన్న సమాచారం మేరకు.. ఆదిశగా కూడా అడుగులు వేస్తున్నారు. పేర్ని ద్వారానే కొడాలి నాని పాత్రను వెలుగులోకి తీసుకువచ్చి.. ఆదిశగా చర్యలు తీసుకునేలా వ్యూహా త్మకంగా అడుగులు పడుతున్నాయి. దీంతో పేర్ని మరింత సైలెంట్ అయ్యారా? కొడాలి పేరు చెబితే.. ఈ కేసు మరింత పెరుగుతుందని ఆయన ఆలోచన చేస్తున్నారా? అనేది కూడా చర్చకు దారితీసింది. కానీ, సర్కారు మాత్రం పేర్నిని వదిలేలా కనిపించడం లేదు. రేపో మాపో.. జయసుధను అరెస్టు చేసిన ఆశ్చర్యం లేదని అంటున్నారు పరిశీలకులు.

## యువత భవితే మా లక్ష్యం - యంఎన్‌ఆర్ ఫౌండేషన్ నాగేశ్వర రెడ్డి



**రెడ్డిగూడెం డిసెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెం జడ్.పి.హెచ్.ఎస్ లో పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను నాగేశ్వర రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ యువతే దేశానికి పునాది మరియు భవిష్యత్ రూపకర్తలు అని,మా లక్ష్యం యువతకు విద్య, సామాజిక బాధ్యత, మరియు ఆర్థిక స్వావలంబన కల్పించి, వారికి మెరుగైన భవిష్యత్ నిర్మాణానికి తోడ్పడటమే అని నాగేశ్వరరరెడ్డి అన్నారు.యంఎన్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి... చేస్తున్నామని, విద్యా అవకాశాలు, మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అందిస్తూ, వారి కలలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని నాగేశ్వరరెడ్డి అన్నారు.మన యువత అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రయత్నంలో భాగస్వాములుగా ఉన్న యుటిఎఫ్ వారికి యంఎన్‌ఆర్ ఫౌండేషన్ నాగేశ్వర రెడ్డి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా విజయభాస్కర్ కొనసాగింపు



**చేజర్ల డిసెంబరు 27 (వార్తాప్రభ)** బిజెపి కార్యాలయం నందు ఆ పార్టీ మండల అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. కుడుముల సుధాకర్ రెడ్డి ఈ ఎన్నికకు బాధ్యత వహించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారం సభ్యత్వ నమోదులో చేజర్ల మండల అధ్యక్షులుగా ఉన్న గుండాల విజయభాస్కర్ రెడ్డిని రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బిజెపి సీనియర్ నాయకులు భత్తల కృష్ణయ్య కుంకు బాలయ్య నాయుడు దళిత మోర్చ మండల అధ్యక్షులు ఎల్లంటి శ్రీనివాసులు మరియు వరికూటి ప్రేమచంద్ వెంకట రామానాయుడు తదితర క్రియాశీలక సభ్యులు బూత్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.

## అందానికి అందము

నీటిలోని కలువలు
యేటిలోని జలములు
అందానికి అందము
ఇంటిలోని బాలలు
నింగిలోని చుక్కలు
నేల మీద మొక్కలు
అందానికి అందము
అవనిలోన వనితలు
తోటలోని పూవులు
పాటలోని పదములు
అందానికి అందము
బాట ప్రక్క తరువులు
పసి పిల్లల ముఖములు
చంద్రబింబ కాంతులు
అందానికి అందము
చిరు నవ్వుల పువ్వులు
మనసులో సుగుణములు
పొంగిపొర్లు మమతలు



అందానికి అందము
సదనంలో పెద్దలు
వెలసిన హరివిల్లులు
విరిసిన సిరిమల్లెలు
అందానికి అందము
మమతల పొదరిల్లులు

గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,9966414580

# విద్యుత్ ఛార్జీల బాదుడుపై నిరంతర పోరాటం

### -వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రజలపై కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారం తగ్గించేవరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తూనే ఉంటుందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. కరెంటు ఛార్జీల బాదుడుపై ధర్నా చౌక్ నందు చేపట్టిన వైఎస్సార్ సీపీ పోరుబాటకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. తొలుత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలియజేస్తూ.. అందరూ రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. అనంతరం పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలంటూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తదనంతరం డిప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి, వైసీపీ కార్పొరేటర్లతో కలిసి ర్యాలీగా బయలుదేరి వెళ్లి గాంధీనగర్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం నందు ఏఈ వెంకటేశ్వరరావుకు మల్లాది విష్ణు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. అబద్ధాలు, మోసాలతో అధికారంలోకి రావడం, తీరా వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరించడం చంద్రబాబుకు షరామామూలేనని విమర్శించారు. 2014 ఎన్నికల సమయంలో రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాలను బేషరతుగా మాఫీ చేస్తామని నమ్మించి.. చివరకు రైతులను నిలువునా వంచించారని గుర్తుచేశారు. మరలా ఇప్పుడు కరెంటు ఛార్జీలను తగ్గిస్తామని నమ్మబలికి.. అధికారంలోకి వచ్చాక ఆర్నెల్లలోనే రూ.15,485.36 కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు ఓమాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరోమాట చెప్పడం బాబుకి వెన్నతో పెట్టిన విద్య అని మల్లాది విష్ణు అన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచమని, అవసరమైతే తగ్గిస్తామని పైగా వినియోగదారులే విద్యుత్ అమ్ముకునేలా చేస్తానని ప్రతిపక్షంలో ఉన్న ఐదేళ్లు బాబు చెప్పిన మాటలన్నీ ఏమయ్యాయని ఈ సందర్భంగా ప్రశ్నించారు. చివరకు విజన్ డాక్యుమెంట్ లోనూ ఛార్జీలు తగ్గిస్తామని పొందుపరిచి.. ప్రజలకు వెన్నుపోటు పొడిచారన్నారు. ప్రజలపై భారాలు మోపడం, అప్పులు చేయడం బాబుకి కొత్తేమీ కాదన్నారు. గతంలోనూ కరెంట్ ఛార్జీలు తగ్గించమని అడిగిన అమాయకులపై బషీర్బాగ్ లో కాల్పులు జరిపించిన చరిత్ర చంద్రబాబుదని గుర్తుచేశారు.

**మంత్రులు మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు** కేబినెట్ మంత్రులందరూ మిడి మిడి జ్ఞానంతో మాట్లాడుతూ.. 24 గంటలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జపం చేస్తున్నారని మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఓ వైపు రూ. 15,485 కోట్ల విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై మోపుతూనే.. మరోవైపు నిస్సిగ్గుగా అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం మరో శ్రీలంక అయిపోతుందని మొసలి కన్నీరు కార్చిన కూటమి నేతలందరూ.. ఆర్నెళ్ల కాలంలోనే రూ. లక్ష కోట్ల అప్పులు చేయడంపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పైగా అమరావతి అభివృద్ధి పేరుతో రూ. వేల కోట్ల అప్పులు తీసుకువస్తూ.. చివరకు ఆ భారాన్ని ప్రజల నెత్తిన రుద్దుతున్నారని నిప్పులు చెరిగారు. మీ చేతగానితనం వల్ల అనతికాలంలోనే అన్ని వర్గాల ప్రజలు రోడ్డుపైకి వచ్చారని దుయ్యబట్టారు.

**సెంట్రల్ పరిధిలో..** సెంట్రల్ నియోజకవర్గంలో కేటగిరి-1 విభాగంలో 1,27,325 మంది గృహ వినియోగదారులకు గాను ప్రతినెలా 21.80 మిలియన్ యూనిట్ల విద్యుత్ వాడకం జరుగుతోందని మల్లాది విష్ణు వెల్లడించారు. కేటగిరి-2 విభాగంలో 21,669 మంది వినియోగదారులకు గాను 7.73 మిలియన్ యూనిట్లు., కేటగిరి-3 విభాగంలో 322 మంది వినియోగదారులకు గాను 0.31 మిలియన్ యూనిట్లు., కేటగిరి-4 కి సంబంధించి 979 మంది వినియోగదారులకు గాను 0.88 మిలియన్ యూనిట్ల వాడకం జరుగుతోందన్నారు. మొత్తంగా 1,50,295 విద్యుత్ కనెక్షన్లకు గానూ ప్రతినెలా 30.73 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోందని చెప్పారు. ఈ లెక్కన అదనపు వడ్డింపులతో కలిపి నియోజకవర్గ ప్రజలపై రూ. 200 కోట్ల భారం పడుతున్నట్లు మల్లాది విష్ణు వివరించారు. అద్దె గృహాలలో చాలీచాలని జీతాలతో కుటుంబాలు నడిపే వారికి ఈ విద్యుత్ ఛార్జీలు పెనుభారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదే గత వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ సమర్థ వినియోగంలో జాతీయ స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయని మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. కానీ చంద్రబాబు వల్లే విద్యుత్ రంగం నాశనమైందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి పేదలపై ఛార్జీల భారాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత కరెంటును పునరుద్ధరించాలన్నారు. లేనిపక్షంలో ప్రజలపక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు యరగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు, అలంపూర్ విజయలక్ష్మి, ఇసరపు దేవీ రాజా రమేష్, కొండాయిగుంట మల్లీశ్వరి, జానారెడ్డి, నాయకులు కుక్కల రమేష్, ఉద్దంటి సురేష్, బంకా భాస్కర్, కురిటి శివ, గుండె సుందర్ పాల్, అలంపూర్ విజయ్, కంభం కొండలరావు, బందెల కిరణ్ రాజ్, పార్టీ శ్రేణులు, విద్యుత్ వినియోగదారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# దివంగత వంగవీటి మోహన రంగా బెజవాడ ముద్దుబిడ్డ

### సితార సెంటర్లో ఘనంగా వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన వంగవీటి రాధాకృష్ణ



**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 27 (వార్తా ప్రభ ప్రతినిధి):** దివంగత శాసనసభ్యులు వంగవీటి మోహనరంగారావు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం రాత్రి విద్యాధరపురం లోని సితార సెంటర్ వద్ద ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వంగవీటి రంగా తనయుడు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల నాయకుడిగా వంగవీటి మోహన రంగా కలకాలం నిలిచి ఉంటారని అన్నారు. బెజవాడ ముద్దుబిడ్డ రంగా అన్నారు. తన తండ్రి మోహన రంగా జీవితం తనకు ఆదర్శమని ఆయన అన్నారు. మాజీ శాసనసభ్యులు జలీల్ ఖాన్ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా తన జీవితాంతం వరకు పేద ప్రజల పక్షాన పోరాడారని కొనియాడారు. రంగాతో తనకు ఉన్న పరిచయాన్ని ఆయన సభ ముఖంగా వివరించారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహాన్ని సితార సెంటర్లో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మోహనరంగా పేద ప్రజల గుండెచప్పుడుగా నిలిచారని అన్నారు. జనసేన నాయకులు బాడిత శంకర్ మాట్లాడుతూ వంగవీటి మోహన



రంగా పేరు రెండు రాష్ట్రాల్లోనూ చిరస్థాయిగా ఉందన్నారు. వీఎం రంగా విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు, చైర్మన్ మైలవరపు కృష్ణ, అధ్యక్షులు మైలవరపు దుర్గారావు, కార్యదర్శి లింగం శివప్రసాద్ ప్రభృతుల నేతృత్వంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గగుడి మాజీ చైర్మన్ పైలా సోమి నాయుడు, నాయకులు కె . నాగుల్ మీరా, బొమ్మసాని సుబ్బా రావు, చెన్నుపాటి శ్రీను,బుల్లెట్ ధర్మారావు, పలువురు కార్పొరేటర్లు,వివిధ రాజకీయ పక్షాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు , రంగా అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు చీరల పంపిణీ జరిగింది.

# పోరుబాటు కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన వై.సి.పి

- ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందచేయుటలో కూటమి ప్రభుత్వం విఫల్యమైందంటూ డాక్టర్ గణేష్ హేళన...
- తండోపతండాలుగా ఎంతో హుషారుగా అంచనాలకు మించి తరలివచ్చిన పార్టీ వాసులు....

**చెరుకుపల్లి డిసెంబర్ 27 ( వార్తాప్రభ ప్రతినిధి ):-** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు కాకుండానే కరెంట్ చార్జీలు విపరీతంగా పెంచ్చి ప్రజలపై 15వేల కోట్లు పైచిలుకు పెను భారాన్ని మోపటం మూలంగా రాష్ట్ర వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆజ్ఞాపన మేరకు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన " కరెంట్ బిల్లుపై పోరుబాట కార్యక్రమం " బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ ఈవూరు గణేష్ నేతృత్వంలో శుక్రవారం నాడు రేపల్లె మున్సిపాలిటీ పరిధిలోని ఇసుకపల్లిలో ఉన్న విద్యుత్ ఏ.డి గారి కార్యాలయం వద్ద వినూత్న నిరసన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి, తదనంతరం కూటమి ప్రభుత్వం ప్రజలపై అమాంతంగా పెంచిన విద్యుత్ చార్జీలను వెనక్కు తీసుకొని రాష్ట్ర ప్రజలను సుభిక్షంగా బ్రతికనివ్వండంటూ డిమాండ్ తో కూడిన మెమొరాండమును ఏ.డి కి అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఈవూరు గణేష్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆనాడు ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ ఒక్కసారి వాగ్ధానం ఇస్తే మాటమీద నిలబడే తత్వమున్న పార్టీ అని, గొంతులో ఊపిరి ఉన్నంత కాలం ఎట్టి పరిస్థితుల్లో కరెంట్ చార్జీలు పెంచ్చబోమని అనటంతో పాటు స్మార్ట్ మీటర్ల జోలికి పోబోమని కల్లబొల్లి మాటలతో గొంతు చించుకుని



మాట్లాడిన చంద్రబాబు నాడు అందెలమెక్కిన తరుణం నుంచి రాష్ట్ర ఖజానాన్ని ఒకటే పనిగా పక్కదారికి మళ్ళించి ప్రజలకు నమ్మబలికిన మాటలను మోసపూరితంగా వ్యవహరిస్తూ చరిత్రలో ఎవరూ ఊహించని రీతిలో కరెంట్ చార్జీలను పెంచి ప్రజల జీవితాలను బజారుకీడ్చాడని కూటమి ప్రభుత్వంపై డాక్టర్ గణేష్ నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, కార్యకర్తలు మరియు మహిళలు విరివిగా కుటుంబ సభ్యులవలే పాల్గొన్నారు.

## హెచ్ బి కాలనీ పార్కులో కొత్త వెలుగులు

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ఆదేశాలతో హౌసింగ్ బోర్డ్ కాలనీ పరిధిలోని 300 ఎస్ ఎఫ్ టి ,450 ఎస్ ఎఫ్ టి నివాస సముదాయాల వద్ద గల ఉద్యానవనాలలో కొత్త ఐమాక్స్ లైట్స్ పవర్ పోల్స్ ను ఏర్పాటు చేశారు. గతంలో ఆ ప్రాంతం చీకటిగా ఉండటంతో స్థానిక ప్రజలు విద్యుత్ దీపాలను ఏర్పాటు



చేయాలని ఎమ్మెల్యే సుజనాను కోరారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు లైట్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే సుజనా ఆదేశాలతో ఆ ప్రాంతంలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వ్యవసాయ సిబ్బంది ద్వారా ఎరువులు అందిస్తాం

### ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు...ఎంఏవో శశిధర్



**చేజర్ల డిసెంబరు 27 (వార్తాప్రభ)** ఎరువులు అధిక ధరలకు విక్రయించకుండా జిల్లా వ్యవసాయ అధికారి వారి ఆదేశాల మేరకు ఎరువులు దుకాణాలలో వ్యవసాయ సిబ్బందిని పెట్టి రైతులకు అందజేయడం జరిగింది.అదే విధంగా రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు ఆధారంగా పొలం ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని బస్తాలు యూరియా అందజేయడం జరిగింది. ప్రైవేట్ ఎరువుల దుకాణాలను మరియు సొసైటీని తనిఖీ చేసి రైతులకు సక్రమంగా ఎరువులను అందించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శశిధర్ సూచించారు. రైతులకు అనువుగా రైతు సేవా కేంద్రాల్లో కూడా ఎరువులు తెప్పిస్తున్నా మన్నారు.యూరియాకి అవసరమైన ఎరువులను లింకు పెట్టి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేసిన మాజీ మంత్రి

## వెలంపల్లి శ్రీనివాసరావు





**విజయవాడ పశ్చిమ డిసెం బర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక ఊర్మిళానగర్ లోని 43వ డివిజన్ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యం వద్ద మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు. నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఈ దేశానికి ఆర్థికవేత్తగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, దాదపు పది సంవత్సరాల పాటు ప్రధానమంత్రిగా, వివిధ హోదాలలో ఈ దేశానికీ సేవలందించిన మహనీయుడు మన్ మోహన్ సింగ్ మన మధ్యలేకపోవడం చాల బాధాకరమన్నారు., వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విజయవాడ పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ నివాళి



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశాన్ని స్వావలంబన దిశగా తీసుకెళ్లిన మన్మోహన్ సింగ్ గొప్ప మేధావి అని కొనియాడారు. 1996లో తాను విజయవాడ సిటీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో మన్మోహన్ సింగ్ విజయవాడ వచ్చారని, ఆ సందర్భంలో తాను ఆయనను కలిసి మెమొంటోతో సత్కరించడం జరిగిందని తెలిపారు. ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్ లేని లోటు తీర్చలేనిదని ఆకుల శ్రీనివాస్ నివాళులర్పించారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి



**కోడూరు,డిసెంబర్ 27 (వార్త ప్రభ) :**గొప్ప ఆర్థిక వేత్త, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కోడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాగితాల సుదర్శన్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. స్థానిక ప్రధాన సెంటర్లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి మన్మోహన్ సింగ్ అభిమానులు పాల్గొని పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కాగితాల సుదర్శన్ రావు మాట్లాడుతూ భారతదేశానికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను కొనియాడారు. ఆర్యవైశ్య సంఘ నేత అన్నం రవి భాస్కర్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ చేపట్టిన సంస్కరణ వల్ల భారత ఆర్థిక వ్యవస్థ ఎంతో ముందుకు వెళ్లిందని అన్నారు. గ్లోబలైజేషన్ ప్రవేశపెట్టి ,విదేశీ వస్తువులను కూడా భారతదేశంలో అమ్ముకోవచ్చని భారతదేశ యొక్క ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో బట్టు వేణు, బండే రఘుపతి, అర్జా ఉమామహేశ్వరరావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బాదుడే బాదుడు పేరుతో విద్యుత్ చార్జీలను పెంచిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం

● ప్రజల పై సుమారు 15 వేల కోట్ల రూపాయలను భారం మోపిన చంద్రబాబు ● మాజీ మంత్రి - వెలంపల్లి శ్రీనివాసరావు

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యుత్ చార్జీలను తగ్గించాలని ప్రజల యొక్క గొంతుని రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించే విధంగా ఉద్యమిద్దామని విజయవాడ పశ్చిమలో వైయస్ ఆర్ సిపి పోరుబాట కార్యక్రమంలో వెలంపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ప్రజలందరూ చంద్రబాబు నిర్వహకాన్ని ముక్తకంఠంతో కండిస్తున్నారని వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు.ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అని ప్రజలను మభ్య పెట్టి తప్పుడు వాగ్దానాలు ఇచ్చి చంద్రబాబు గద్దె ఎక్కాడు వెలంపల్లి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు.అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్న ఏ ఒక్క హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు చంద్రబాబుని నమ్మి ఓటేసి తప్పు చేశామని ఆరు నెలలు కాకముందే రోడ్ల మీదకు ప్రజలు వచ్చేలా చేశారని వెలంపల్లి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తంచేశారు.
స్థానిక 43వ డివిజన్ నందు శుక్రవారం మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పెంపు పై వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైసిపి కార్పొరేటర్లు నాయకులతో కలిసి ఊర్మిళా నగర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి ఘన నివాళులర్పించి అనంతరం ప్రజలతో, వైసిపి శ్రేణులతో కలిసి జోజినగర్ లోని రామరాజ్య నగర్ సబ్ స్టేషన్ వద్దకు ర్యాలీగా వెళ్లి విద్యుత్ అధికారికి కరెంట్ చార్జీలను తగ్గించవలసిందిగా వినతి పత్రం అందచేసారు .ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు వెలంపల్లి




శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరు విద్యుత్ చార్జీల పెంపు పై భారంగా బాధపడుతున్నారని, చంద్రబాబు ఎన్నికల ముందు కరెంట్ చార్జీలు పెంచనని అవసరమైతే వీలైనంత వరకు తగ్గిస్తానని తప్పుడు వాగ్దానాలతో ఈ రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాడని దుయ్యబట్టారు. బాదుడే బాదుడు పేరుతో చంద్రబాబు ప్రజల పై సుమారు 15 వేల కోట్ల రూపాయలను విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల పై భారం మోపి ప్రజలను బాధపెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న బాదుడే బాదుడుకి వ్యతిరేకంగా ప్రజల యొక్క గొంతును వైయస్ ఆర్ సిపి వినిపించే విధంగా 175 నియోజకవర్గాలలో విద్యుత శాఖ అధికారులకు వినతి పత్రం ఇచ్చి, చంద్రబాబు 15 వేల కోట్లు దోచుకుంటున్నారని దాని ఆపమని చెప్పే విధంగా వైయస్ ఆర్ సిపి పోరుబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని దానిలో భాగంగానే విజయవాడ పశ్చిమలో ఊర్మిళ నగర్ వైయస్ ఆర్ విగ్రహం వద్ద నుంచి జోజి నగర్ సబ్ స్టేషన్ వరకు పాదయాత్ర చేసుకుంటూ వెళ్లి ప్రజల యొక్క గొంతుని రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించే విధంగా విద్యుత్ చార్జీలను తగ్గించాలని వైయస్ ఆర్ సిపి పోరుబాట కార్యక్రమం చెప్పటడం జరిగిందన్నారు. ప్రజలందరూ చంద్రబాబుని ముక్తకంఠంతో కండిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ అన్ని ప్రజలను మభ్య పెట్టేవిధంగా తప్పుడు వాగ్దానాలు ఇచ్చి చంద్రబాబు గద్దె ఎక్కారని కానీ ప్రభుత్వంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్న ఏ ఒక్క హామీలను అమలు చేయలేదని, చదువుకునే పిల్లలకు అమ్మఒడి ఇవ్వలేదని, రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని, అన్ని వర్గాల వారిని చంద్రబాబు మోసం చేసాడన్నారు. ఆ హామీలు నెరవేర్చే వరకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున పోరాటాలు చేస్తామన్నారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజల ఇంటి వద్దకే అన్ని సంక్షేమ పథకాలు అందించేవారని అటువంటి పరిపాలనను రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు, చంద్రబాబుని నమ్మి ఓటేసి తప్పు చేశామని ఆరు నెలలు కాకముందే ప్రజలందరూ రోడ్ల మీదకు వస్తున్నారని కూటమి ప్రభుత్వం ఎంత దిక్కుమాలిన ప్రభుత్వమో అర్థమవుతుందన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రజలకు మేలు చేసే విధంగా, ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేవిధంగా, ప్రజల మీద బారంలేకుండా చూడాలని వైయస్ కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు బాపతి కోటిరెడ్డి, షేక్ రెహమాతున్నీసా, ఎమ్ డి ఇర్ఫాన్, యరడ్ల ఆంజనేయ రెడ్డి, పడిగపాటి చైతన్య రెడ్డి నాయకులు బంక విజయ, షేక్ హయత్, మాజీ చైర్మన్లు తోలేటి శ్రీకాంత్, కర్నాటి రాంబాబు, మాజీ డైరెక్టర్ లు, పార్టీ జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు పొలిమెట్ల శరత్, విశ్వనాథ రవి, తనబుద్ధి చంద్ర శేఖర్ రెడ్డి, షేక్ మస్తాన్, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం

● అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అత్యంత నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వామిని మండల దీక్షగా ఆరాధించే అయ్యప్పస్వాములకు అన్నదానం చేయడం మహాభాగ్యమని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గొల్లపూడి అయ్యప్పస్వామి దేవస్థానంలో జరుగుతున్న మహాఅన్నదాన కార్యక్రమంలో శుక్రవారం బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బుద్ధప్రసాద్ కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం బుద్ధప్రసాద్ మాట్లాడుతూ అన్నిదానాల్లో అన్నిదానం గొప్పదని శాస్త్రాలు చెబుతున్నాయని, అటువంటి కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. సిద్దార్థ అకాడమి కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకుల సేవానిరతిని ప్రశంసించారు. అనంతరం బుద్ధప్రసాద్ తో కలిసి అయ్యప్పలకు భిక్ష వడ్డించారు. ఆలయ ధర్మాధికారి గెల్లి మోహనరావు, అన్నదాన కమిటీ డాక్టర్ తూనుకుంట్ల శ్రీనివాసు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జక్కంపూడి కాలనీలో హెల్మెట్ వినియోగదారణ పై స్పెషల్ డ్రైవ్



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వెస్ట్ జోన్ ఏ సి పి దుర్గారావు ఆధ్వర్యంలో ఆయన సిబ్బంది హెల్మెట్ వినియోగదారణ పై శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వెస్ట్ ఏ సి పి ఎన్ ఎస్ వి కే దుర్గారావు జక్కంపూడి కొత్తపేట పోలీసు ఔట్ పోస్ట్ వద్ద హెల్మెట్ లేకుండా బైక్ లు నడుపుతున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చి హెల్మెట్ యొక్క ప్రాధాన్యం గురించి చెప్పారు. అదే విధంగా సరైన పత్రాలు లేని ఆటోలకి అపరాధ రుసుము వసూలు చేశారు.అలాగే ఎవరి వాహనాల మీద అయితే ఈ చాలానాలు పెండింగ్ ఉన్నాయో వాటిని వెంటనే చెల్లించాలని, లేకపోతే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆ ఫైన్ లు ఎలా కట్టాలో తెలియని వారు మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషను కి వెళితే అక్కడ ఉన్న ఈ చాలనా కౌంటర్ వాళ్ళు సహాయం చేస్తారని చెప్పారు. అస్సలు హెల్మెట్ ఎందుకు వాడాలో దానివల్ల ప్రమాద సంఘటల్లో హెల్మెట్ ఎలా రక్షణ కవచంలా ఉపయోగ పడుతుందో ఏ సి పి వాహనాలు యజమానులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ సి పి తో పాటుగా కొత్తపేట సి ఐ కొండలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

● ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో 2025 జనవరి 5న విజయవాడ కేసరపల్లిలో చేపట్టిన హైందవ శంఖారావం భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ పిలుపునిచ్చారు.. భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం వీ హెచ్ పీ ప్రచార వాహనాలను జెండా ఊపి ప్రారంభించి, హైందవ శంఖారావం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ దేవాలయాల పరిరక్షణకు హిందువులంతా ఏకం కావాలన్నారు. విహెచ్ పీ ఆధ్వర్యంలో విజయవాడలో తలపెట్టిన హైందవ శంఖారావం కార్యక్రమానికి ప్రతి ఒక్క హిందువు హాజరై సంఘీభావం తెలపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆలయాల వ్యవస్థను రక్షించుకునేందుకు హిందువులంతా ఏకం కావాలన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో హిందువుల మనోభావాలను దెబ్బతీసి అమానుషంగా ప్రవర్తించారన్నారు. హిందువులు శక్తివంతంగా మారకుండా నిరోధించేందుకు అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని అందరం ఒకే తాటిపై నిలబడి పోరాడాలన్నారు. పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి సౌజన్యంతో విశ్వ హిందూ పరిషత్ ప్రచారానికి ఇచ్చిన వాహనాలు గ్రామ, గ్రామాల్లో పర్యటిస్తూ చైతన్య పరుస్తాయన్నారు. హిందూ బంధువులందరూ ఐక్యంగా కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విహెచ్ పీ సహాయ కార్యదర్శి కొంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవాలయాలపై ప్రభుత్వ ఆజమాయిషి ని పూర్తిగా తొలగించాలన్నారు.హిందువుల ఐక్యతను చాటి చెప్పే హైందవ శంఖారావానికి ప్రతి ఒక్కరూ తప్పక హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవాని ప్రఖండ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, బిజెపి నేతలు బబ్బూరి శ్రీరామ్, బోయపాటి నాని చౌదరి, బి ఎస్ కే పట్నాయక్, పైలా సురేష్, అవ్వారు బుల్లబ్బాయి, పచ్చిపులుసు ప్రసాద్, పగడాల కృష్ణ, ముదిగొండ శివ, గూడెల శ్రీనివాసరావు, బెవర మురళి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన తమ తోటి కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక చేయూత

ఒక లక్షా 36 వేల రూపాయలను పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు చేతుల మీదుగా అందజేత ఎన్.టి.ఆర్.జిల్లా 2011 బ్యాచ్ కానిస్టేబుల్స్ ఔదార్యం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 2011 బ్యాచ్ కానిస్టేబుల్స్ వారితోపాటు ట్రైనింగ్ చేసి ప్రస్తుతం కృష్ణా జిల్లా, పమిడిముక్కల పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ గతనెల్లో 13వ,తేదిన తెల్లవారుజామున తన భార్యతో కలిసి బైక్ పై ఇంటికి వెళుతున సమయంలో ఆకునూరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో మరణించాడు. తమ తోటి కానిస్టేబుల్ మత్తే రామకోటేశ్వర రావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలనే సదుద్దేశంతో 2011 బ్యాచ్ కానిస్టేబుల్స్ అందరూ కలిసి స్వచ్ఛందంగా తల కొంత వేసుకుని ఒక లక్షా 36 వేల రూపాయలను సేకరించారు. శుక్రవారం ఆ మొత్తాన్ని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు చేతులుమీదుగా చనిపోయిన మత్తే రామకోటేశ్వర రావు కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ తోపాటు, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, 2011 బ్యాచ్ కానిస్టేబుల్స్ మరియు చనిపోయిన కానిస్టేబుల్ మత్తే రామకోటేశ్వర రావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డిస్ప్లే డివైస్ ఫీ కమిటీ ప్రత్యేక సమావేశం




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో శుక్రవారం ఉదయం డిస్ప్లే డివైస్ ఫీ కమిటీ సభ్యులలు ఏజెన్సీ వారితో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డిస్ప్లే డివైసెస్ తో సంబంధం ఉన్న ఏజెన్సీలను వారు శుక్రవారం జరిగే సమావేశంలో పాల్గొనవలసిందిగా వారికి నోటు పంపగా వారు ఈ సమావేశానికి హాజరయ్యారు. మొత్తం 28 డిస్ప్లే డివైసెస్ సంబంధించిన ఏజెన్సీలు ఉండగా అందులో ఎనిమిది ఏజెన్సీలు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు వారికి పర్మిషన్ లెటర్, ట్రేడ్ లైసెన్స్, వారు నగర పాలక సంస్థకు పెట్టుకున్న అర్జీలు పరిశీలించారు. నగరపాలక సంస్థకు వారు కట్టవలసిన చెల్లింపులు ఎప్పటి వరకు కడతారు వాటికి ఉన్నవాళ్లకి ఇబ్బందులు ఏంటి అన్న వాటి విషయాలపై చర్చించారు. రాని ఏజెన్సీలకు మరొకసారి సమాచారాన్ని అందచేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. డిస్ప్లే ఫీ కమిటీ హెడ్ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) చంద్రశేఖర్, కన్వీనర్ చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, సభ్యులు జాయింట్ డైరెక్టర్ (అమృత్) డాక్టర్ లత, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, అకౌంట్స్ ఆఫీసర్ సత్యనారాయణ, ఇతర టౌన్ ప్లానింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగు భాష గొప్పతనాన్ని చాటి చెప్పడానికే ప్రపంచ రచయితల తెలుగు మహాసభలు

అవనిగడ్డ నియోజకవర్గ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేటి ఆధునిక ప్రపంచంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న,తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలన్న ముఖ్య ఉద్దేశంతో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలను నిర్వహిస్తున్నట్లు కృష్ణాజిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్ స్పష్టం చేశారు. అంతరించిపోతున్న తెలుగు భాష ఔన్నత్యాన్ని, ఆ భాషలో ఉన్న కమ్మదనాన్ని తెలియచెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నగరంలోని కేబీఎన్ కళాశాలలో డిసెంబర్ 28, 29 తేదీలలో ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం, ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కాకరపర్తి భావనారాయణ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని కేబీఎన్ కళాశాలలో ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఏబీఎన్ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కృష్ణా జిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకట రమణ ఈ మహాసభలను ప్రారంభిస్తారని, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి శ్రీ కనుమూరు రఘురామకృష్ణంరాజు, శాసనసభ్యులు సుజనా చౌదరి వంటి ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలలో యువ రచయితలకు పెద్దపేట వేసామని పర్యావరణ పరిరక్షణ అంశంపై దాదాపు 175 మంది యువ కవులకు ప్రత్యేకంగా సమ్మేళనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. రేపటి తరం కోసం ఇప్పటి మనం వివిధ రంగాలలో ఎలాంటి మార్పులు కోరుతున్నామన్న అంశాన్ని ఈ మహాసభలలో చర్చించనున్నట్లు తెలిపారు. తెలుగు భాషాభిమానులు అందరికీ ఈ మహాసభలకు ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగులో రచయితల సంఘం గౌరవ కార్య నిర్వాహక అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, జిల్లా తెలుగు రచయితల సంఘం కార్యదర్శి జి పూర్ణచంద్, ఎస్ కే పి వి వి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ బి నారాయణరావు, కేబీఎన్ కాలేజ్ సెక్రటరీ కరెస్పాండెంట్ టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## ఆశగా ఎదురు చూస్తున్నాం బకాయిలు చెల్లించి ఆదుకోండి

రాష్ట్ర ప్రభుత్వానికి బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధుల విజ్ఞప్తి




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత ప్రభుత్వంలో వివిధ శాఖల నుంచి రావాల్సిన బకాయి బిల్లులురూ.2 వేల కోట్లను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదలచేసి ఆదుకోవాలని, ఈ సారైనా తమ కష్టాలను తీరతాయని ఆశగా ఎదురు చూస్తున్నామని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియారాష్ట్ర చైర్మన్ అత్తలూరి నాగమల్లేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికీ విజ్ఞప్తి చేశారు.విజయవాడ ఎంజీ రోడ్డులోని కార్యాలయంలో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(బీఏఐ) డైరీని ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానేబకాయిలకు సంబంధించి రూ. 800 కోట్లు విడుదల చేసినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. నిర్మాణ రంగానికికూటమి ప్రభుత్వం పూర్తి సహకారంఅందిస్తూ ప్రోత్సహిస్తోందని ఇలాంటి పరిస్థితుల్లో తమకు రావాల్సిన నగదు విడుదల చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సంఘ జాతీయ ఉపాధ్యక్షుడు డి. పంకజ్ రెడ్డి, మాజీ జాతీయఉపాధ్యక్షుడు వల్లభనేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బి. రాఘవరావు, పి. రాజబాబు రాష్ట్రంలోనివివిధ జిల్లాలకు చెందిన సంఘ ప్రతినిధులు హాజరయ్యారు.డైరీని ఆవిష్కరిస్తున్న బీఏఐ ప్రతినిధులు నాగమల్లేశ్వరరావు, పంకజ్ రెడ్డి,రాఘవరావు, వెంకటేశ్వరరావు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో దొంగ నోట్ల కలకలం

తీగ లాగితే డొంక కదిలిన వైనం

**మచిలిపట్నం డిసెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరంలో నకిలీ కరెన్సీ తీవ్ర కలకలం సృష్టించింది. కొంతమంది వ్యక్తులు రహస్యంగా నకిలీ కరెన్సీని చెల్లుబాటు చేస్తూ భారత ఆర్థిక వ్యవస్థకు గండి కొడుతున్నారు. 2016లో నకిలీ కరెన్సీ పెద్ద ఎత్తున పాకిస్తాన్ నుంచి భారత్ కి దిగుమతి అవుతుందని కేంద్ర ప్రభుత్వం పాత కరెన్సీని రద్దుచేసి నూతన కరెన్సీని అందుబాటులోకి తీసుకొచ్చింది. అయినా అక్రమార్కులు నూతన కరెన్సీని కూడా రహస్యంగా ముద్రించి ప్రభుత్వానికి సవాలు విసురుతున్నారు. వీటిలో కృష్ణాజిల్లా కేంద్రంగా పలు ప్రాంతాలలో నకిలీ కరెన్సీ నీ మార్పిడి చేస్తున్నారు. నకిలీ కరెన్సీని గుట్టు చప్పుడు కాకుండా పెద్ద పెద్ద వ్యాపారస్తులకు బ్లాక్ మనీ వైట్ మనీ చేస్తామంటూ రహస్యంగా మార్పిడికి చేస్తూ మోసానికి పాల్పడుతున్నారు. భారతీయ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేస్తున్న మూలాలు మన మచిలీపట్నం కృష్ణా జిల్లా పలు ప్రాంతాలలో ఉండటం అధికార యంత్రాంగానికి తీరని మచ్చ. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించడానికి, విలాసాలకు పోతున్న కొంతమంది వ్యక్తులు ఇంతటి దుస్సాహసానికి పాల్పడుతున్నారు అని తెలుస్తోంది.గత సాయంత్రం మచిలీపట్నం




బస్టాండ్ సెంటర్లో ప్రముఖ వైన్ షాపులో దొంగ నోట్లు మార్పిడి చేసే బ్యాచ్ మద్యం కొనుగోలు చేశారు. ఏకంగా 12 వేల మద్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని అర్థమవుతుంది. సాయంత్రం సమయంలో ముందుగా ఒక వ్యక్తి 500 రూపాయలు నకిలీ నోటు తీసుకువచ్చి మద్యం కొనుగోలు చేశాడు. వైన్స్ సిబ్బంది సదరు వ్యక్తి మద్యం కొనుగోలు కు ఇచ్చిన నగదు నకిలీదని తేల్చడంతో వైన్స్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. నకిలీ కరెన్సీ ఇచ్చి మద్యం కొనుగోలు చేసిన వ్యక్తిని మచిలీపట్నం చిలకలపూడి పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నకిలీ కరెన్సీ ఇచ్చి మద్యం కొనుగోలు చేస్తున్న వ్యక్తిని పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయగా అసలు నిజాలు బయటపడ్డాయి. మచిలీపట్నంలో గత కొన్ని సంవత్సరాల నుండి నకిలీ కరెన్సీకి అడ్డగా ఎంచుకున్నారని, వ్యాపారస్తులను, ప్రజలను మోసం చేస్తూ నకిలీ కరెన్సీ వినియోగం చేస్తున్నారని తెలుస్తోంది. పోలీసుల విచారణలో మచిలీపట్నంలో పలువురు దొంగలు నోట్లో వినియోగం చేసే ముఠా లింకులు బయటపడ్డాయి. దొంగ నోట్లు మార్పిడి చేస్తూ నగరంలో మోసగా పాల్పడుతున్న పలు ప్రాంతాలకు చెందిన నలుగురు వ్యక్తులను పోలీసులు తమ కస్టడీకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. దీనిలో 37వ వార్డుకు చెందిన ఒక ప్రముఖ రాజకీయ పార్టీ నాయకుడు ఉండటం విశేషం. ఇంకా విచారణలో అనేక అంశాలు బయటపడనున్నాయి వీటిలో జిల్లాకు, ఇతర జిల్లాలకు చెందిన దొంగ నోట్లు చలామణి చేస్తున్న ముఠా హస్తము ఉన్నట్లు పోలీసులు ఆ దిశగా విచారణ చేపట్టారు. కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు చొరవతో దొంగ నోట్ల ముఠా చలామణి చేస్తున్న వ్యక్తులపై పూర్తి స్థాయి లో విచారణ జరిపి దొంగ నోట్లు వినియోగం చేస్తున్న ముఠాను కూకటి వేళ్ళతో సహా పెకలించాలని, ఈ ముఠాపై రాజకీయ ఒత్తిళ్లకు పోలీసులు లొంగకుండా పారదర్శకంగా విచారణ జరిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రతి కుటుంబం సూర్య ఘర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**పథకంతో ఆర్థిక స్వావలంబనతో పాటు పర్యావరణానికీ మేలు**
**కరెంటు బిల్లుల భారానికి పూర్తిస్థాయిలో చెక్ పెట్టేందుకు వీలు- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):–** భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగపడుతున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, పథకం అమల్లో జిల్లాను నెం.1లో నిలిపి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో పీఎం సూర్యఘర్ పథకంతో లబ్ధి పొందుతున్న విశ్రాంత ఆర్ అండ్ బీ ఇంజనీర్ ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ ఇంటిని సందర్శించారు. సూర్యఘర్ పథకం ద్వారా ఆయన ఏర్పాటు చేసుకున్న సౌర విద్యుత్ వ్యవస్థను పరిశీలించారు. ఈ వ్యవస్థ ఏర్పాటు చేసుకోకముందు, ప్రస్తుతం వస్తున్న కరెంటు బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి తద్వారా ఆరోగ్యకర జీవితానికి మేలుచేసే పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా ప్రతిఒక్కరూ వెళ్లి, సౌర విద్యుత్‌ను ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రధాని, ముఖ్యమంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ పథకం 2024, ఫిబ్రవరి 15న ప్రారంభమైందని.. ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ ఇంటికి గతంలో దాదాపు మూడు వేల వరకు కరెంటు బిల్లు వచ్చేదని.. ఇప్పుడు పూర్తిగా జీరో బిల్లు వస్తోందని.. తాజా బిల్లును చూస్తే తన అవసరాలకు సరిపోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడంతో రూ. 325 ప్రభుత్వం నుంచి తిరిగి పొందే అవకాశం వచ్చిందన్నారు. పథకం వల్ల ఏ మేరకు ప్రయోజనాలు ఉన్నాయో ఈ సంఘటన ద్వారా తెలుసుకోవచ్చని.. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా సోలార్‌రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా www.pmsuryaghar.gov.in ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ. 20 వేలు లబ్ధిదారు వాటాపోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

**సూర్య ఘర్ చాలా మంచి పథకం: లబ్ధిదారు, విశ్రాంత ఇంజనీర్ ఏఆర్ఎస్‌పీ ప్రసాద్** పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన ద్వారా అయిదు నెలల కిందట 3 కేవీ సామర్థ్యమున్న సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నానని.. దీంతో చాలా ప్రయోజనం పొందుతున్నానని పథకం లబ్ధిదారు, విశ్రాంత ఇంజనీర్ ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ తెలిపారు. రూ. 78 వేల రాయితీ లభించిందని.. ఈ పథకం చాలా ఆనందాన్నిస్తోందని.. ఇది చాలా మంచి పథకమని అన్నారు. మిగులు



విద్యుత్‌ను ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల తిరిగి ఆదాయం వస్తోందన్నారు. మరో ఇద్దరికి ఈ సౌర విద్యుత్ వ్యవస్థ పెట్టించానని.. సామాజిక బాధ్యతగా మరో పది మంది పథకం ద్వారా ప్రయోజనం పొందేలా ప్రోత్సహించనున్నట్లు వివరించారు.

**చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం తనిఖీ:** గుంటుపల్లిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసి.. అక్కడి కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి సిబ్బంది చెత్త నుంచి సంపద తయారీ కేంద్ర కార్యకాలాపాలను విజయవంతంగా నిర్వహించడంలో కీలక భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్, డిప్యూటీ ఎగ్జిక్యూట్ ఇంజనీర్ కేవై కొండలరావు, ఇబ్రహీంపట్నం ఇబ్రహీంపట్నం ఎండిఓ సునీత శర్మ,డిప్యూటీ తాసిల్దార్ సాయి మహేష్, గుంటుపల్లి పంచాయతీ కార్యదర్శి మునేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పి ఎస్ ఆర్ ఇంజినీరింగ్ కళాశాల్లో డిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ వర్క్ షాప్





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 27, (వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)కళాశాలలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఎ.ఐ, ఏ.ఐ.ఎం.ఎల్ విద్యార్థులకు ఐదు రోజులపాటు, స్వేచ్ఛ(ఏపీ) సంస్థ వారుడిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ మీద వర్క్ షాప్ నిర్వహించారు. ఈ ఐదు రోజుల కార్యక్రమంలోవిద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, నేటి విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాన్ని వెలికి తీసి, సమాజంలో ఉన్న సమస్యలను, ఇబ్బందులను అర్థం చేసుకొని, వాటికి ఎలాంటి పరిష్కారాలనుఇవ్వగలమన్న ఆలోచనా శక్తిని విద్యార్థులలో పెంపొందించడం, వచ్చిన సమస్యకు ఏ విధంగా పరిష్కారాన్నికనుగొనాలి అన్న విధివిధానాలను విద్యార్థులకు అర్థమయ్యేలా స్వేచ్ఛ వాలంటీర్లు నేర్పించారు. ఈ కార్యక్రమంద్వారా తాము ఎంతో నేర్చుకున్నామని ఆ కళాశాల విద్యార్థులు తెలిపారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంమాత్రమే కాకుండా, ఆలోచనాశక్తి, సృజనాత్మకత కూడా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని కళాశాల యాజమాన్యం తెలిపారు. తమ విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించి, నిపుణులుగా తీర్చిదిద్దడమే వారి ధ్యేయం అనితెలియజేశారు. అనంతరం పాల్గొన్న విద్యార్థులందరికీ ధృవపత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి సి.ఎ. చిట్టా అమర్ సుధీర్ , కళాశాల కోశాధికారి కాజారఘువయ్య , ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ శరవణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) డాక్టర్ పతంజలి శాస్త్రి, వైస్‌ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేటివ్) డాక్టర్ కె. సురేష్ బాబు, స్వేచ్ఛ సెక్రటరీ సిహెచ్. నాగమల్లేశ్వరి , ఎగ్జిక్యూటివ్ కమిటీమెంబర్ ఎం.నిహారిక గ, ఏఐ మరియు ఏఐ.ఎం.ఎల్ విభాగ అధిపతులు డాక్టర్ షణ్ముఖరావు, డాక్టర్ ఎన్.విమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరిగితే రాతపూర్వకంగా తమకు తెలియజేయాలి-జిల్లా పరిషత్ చైర్మన్

**మచిలిపట్నం డిసెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ కార్యక్రమాలకు తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఉప్పాల హారిక అధికారులకు సూచించారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన శుక్రవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు. గ్రామీణ అభివృద్ధి అంశంపై 2వ స్థాయి సంఘ సమావేశంలో గత ప్రభుత్వంలో ఇస్తున్న పింఛన్లన్నీ ఇప్పుడు కూడా ఇస్తున్నారా? పింఛన్లు వెరిఫికేషన్ చేస్తున్నారా? గత ప్రభుత్వ కాలంలో పింఛన్ల కోసం ఆన్లైన్లో ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారు? కొత్త పింఛన్లు ఏమైనా మంజూరు చేశారా? అని పలువురు సభ్యులు ప్రశ్నించగా, అందరికీ పింఛన్లు ఇస్తున్నట్లు, పింఛన్ల వెరిఫికేషన్ ప్రస్తుతం జరగడంలేదని, కొత్త పింఛన్లు ఇంకా మంజూరు కాలేదని అధికారులు సమాధానం ఇచ్చారు.కృష్ణాజిల్లాలో 2,36,934 మందికి పింఛన్లు డిసెంబర్ 31వ తేదీనే పంపిణీ చేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి సభ్యులకు సమాచారం అందడం లేదని సభ్యులు తెలుపగా, అధికారులు తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని ప్రభుత్వ కార్యక్రమాల సమాచారం ప్రజాప్రతినిధులకు ముందుగా చేరవేయాలని చైర్పర్సన్ సూచించారు. ఎక్కడైనా ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరిగితే రాతపూర్వకంగా తమకు తెలియజేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. ఉపాధి హామీ పథకం అమలుపై జరిగిన చర్చలో కేవలం రోడ్ల వెంబడి మొక్కలు ఎక్కువగా నాటడం కంటే పాఠశాలలు కళాశాలలు ఆవరణలో పండ్ల మొక్కలు నాటితే ఎంతో ఉపయోగంగా ఉంటుందని చైర్పర్సన్ ఉప్పాల హారిక అధికారులకు సూచించారు. గృహ నిర్మాణం పై జరిగిన చర్చలో కృష్ణాజిల్లాలో పీఎంఏవై గ్రామీణ్ పథకం కింద జూన్ నుంచి ఇప్పటిదాకా జిల్లాలో మంజూరైన 8004 గృహాలకు గాను 448



గృహాలు పూర్తికాగా, 3021 గృహాలు పునాదులు ఆపై స్థాయిలో ఉన్నాయని, 4536 గృహాలు ఇంకా స్టార్ట్ కాలేదని అధికారులు తెలిపారు. గృహ నిర్మాణం మొదలుపెట్టని వారి నుండి స్థలాన్ని తీసేసుకుంటారని అనుకుంటున్నారని, ప్రస్తుతం గృహాలు నిర్మించుకుంటున్న వారికి ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు 4 లక్షలు ఇవ్వడంలేదని సభ్యులు లేవనెత్తిన అంశంపై అధికారులు వివరణ ఇస్తూ పాత స్కీం సంబంధించి ఇంటి నిర్మాణానికి 1.80 లక్షల రూపాయలు లబ్ధిదారులకు ఇస్తున్నట్లు, లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నట్లు, కొత్త స్కీం సంబంధించి నిబంధనలు రావాల్సి ఉందని



తెలిపారు. స్థలాలు వెనక్కి తీసుకోవడం జరగడం లేదని తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణలో రైతుల సమస్యలు వారు పడుతున్న ఇబ్బందులు పలువురు సభ్యులు సభలో ప్రస్తావించారు. తేమశాతం 21 శాతం ఉన్నప్పటికీ మద్దతు ధరలు ఇస్తామని ముఖ్యమంత్రి హామీ అమలు కావడం లేదని సభ్యులు తెలుపగా, ప్రభుత్వం నిబంధనల మేరకే జిల్లాలో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతోందని, ఇప్పటివరకు జిల్లాలో 3.50 లక్షల ఎం.టీ. ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారానే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని అధికారులు చెప్తున్నారు కానీ, క్షేత్రస్థాయిలో మిల్లర్లే కొనుగోలు చేస్తూ రైతులకు మద్దతు ధరలు రాకుండా చేస్తున్నారని సభ్యులు ఆరోపించారు. రైస్ మిల్లుల తనిఖీలు ముమ్మరం చేయాలని చైర్పర్సన్ అధికారులకు సూచించారు.అనంతరం విద్యా వైద్యం అంశంపై 4వ, స్త్రీ సంక్షేమంపై 5వ, సాంఘిక సంక్షేమంపై 6వ, ఆర్థికం, పనులు 1, 7వ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు. స్థాయి సంఘ సమావేశాల్లో ఆయా అంశాలకు సంబంధించిన జడ్పిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు

## కరెంటు చార్జీల పై వైఎస్ఆర్సిపి నిరసన

**డి ఈ కుర్చీకి వినతి పత్రం అందించిన పార్టీ క్యాడర్**



**మచిలిపట్నం డిసెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం నగరంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యుత్ ధరల పై ధర్నా నిర్వహించారు. ప్రజలకు మాయమాటలు చెప్పే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని చెప్పి మోసం చేసిందన్నారు. మచిలీపట్నంలో వైసీపీ శ్రేణుల విద్యుత్ చార్జీలు పెరుగుదల కు నిరసన కార్యక్రమం చేపట్టారుమాజీమంత్రి పేర్ని నాని ఆదేశాల మేరకు మచిలీపట్నంలో వైసీపీ నేతలు విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ప్ల కార్డులు ప్రదర్శించారు. కార్యాలయంలో డీఈ లేకపోవడంతో వినూత్న రీతిలో కుర్చీకి వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారం మోపిందని నాయకులు విమర్శించారు. మేయర్ వెంకటేశ్వరమ్మ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ షేక్ సిలార్ దాదా, డివిజన్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పాపం జగన్ దే

**నాడు భారం మోపి నేడు ధర్నాలు చేయించడం సిగ్గు చేటు**
**టీడీపీ నాయకులు జంపాల సీతారామయ్య**



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):–** విద్యుత్ చార్జీలు పెంపు పాపం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే అని దొంగే దొంగ అన్న చందంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విద్యుత్ ఛార్జీలు పెంచారు అంటూ అరుపులు పెడ బొబ్బలు పెడుతూ ధర్నాలు చేయించడం సిగ్గు చేటని మండిపడ్డారు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. ఇబ్రహీంపట్నంలో తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2019 – 24 వైసిపి ప్రభుత్వ హయాంలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఏపీ ప్రజలపై కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు భారం మోపిందని ఆరోపణలు చేయటం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు రెగ్యులేటరీ అథారిటీ ద్వారా పెంచిన చార్జీలే ఇప్పుడు అమలవుతున్నాయన్న విషయాన్ని వినియోగదారులంతా గ్రహించాలన్నారు. విద్యుత్ చార్జీలు పెంచిన జగనే సిగ్గు శరం లేకుండా ఇప్పుడు తన నాయకులతో వాటికి వ్యతిరేకంగా ధర్నాలు చేయించడం హేయమైన చర్య అన్నారు. సొంత బాబాయి వివేకానంద రెడ్డి పై గొడ్డలివేటు పడేందుకు కారకుడై తన సొంత ఛానల్ లో గుండె పోటని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసిన విధంగా ఇప్పుడు విద్యుత్ చార్జీల విషయంలోనూ అదే పందాను అమలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. నిజం నిలకడగా తెలుస్తుంది అనేదానికి వివేకానంద రెడ్డి హత్యోదంతమే నిదర్శనమన్నారు. జగన్ కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి 11 సీట్లు పరిమితం చేసిన బుద్ధి మార్చుకో లేదన్నారు. ఎంతసేపటికి కూటమి ప్రభుత్వం మీద విషం చిమ్మటమే పనిగా పెట్టుకున్న జగన్కు పనీపాటా లేదన్నారు. చేతనైతే రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి తప్ప ఇలాంటి కుటీల రాజకీయాలు చేయటం తగదని ఆయనకు, ఆయన నాయకులకు జంపాల హితవు పలికారు.

# సమాజ సేవకుడు లంకిశెట్టి బాలాజీ కు సన్మానం



**మచిలిపట్నం డిసెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ కి శుక్రవారం పౌర సమాజం సన్మానం చేసింది .శుక్రవారం మచిలీపట్నంలోని బాలాజీ విద్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయనకు సత్కారం లభించింది. అమెరికా పయనం ముగించుకుని ఇటీవల మచిలీపట్నం వచ్చిన బాలాజీకి రోజురోజుకు పౌర సన్మానం విరివిగా లభిస్తుంది. దానిలో భాగంగానే శుక్రవారం సాయన వీరభద్రయ్య– వీర రాఘవమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ విద్యాలయంలో గౌరవ సన్మానం లభించింది. సమితి వ్యవస్థాపకులు రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సాయన సుశీలరావుతోపాటు బాలాజీ విద్యాలయం అధినేత కొమరగిరి చంద్రశేఖర్ ,పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ యరమల ఒలివ ,జనసేన పార్టీ మచిలీపట్నం అధ్యక్షులు గద్దం రాజు, సీనియర్ జర్నలిస్టు మచిలీపట్నం ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కె వి కృష్ణారావు తదితరులు లంకిశెట్టి బాలాజీని శాలువాతో సత్కరించారు .బాలాజీ కుమారుడు లంకి శెట్టి సాయి ఫణి సంతోష్ అమెరికాలోని టెక్సాస్ లో గల ఎ అండ్ ఎం యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ లా డిగ్రీ పొందారు. ఆ కార్యక్రమానికి అమెరికా వెళ్లిన బాలాజీ ఆ ఆదేశ ఎన్నో విషయాలను సంగ్రహించారు .అనేక పర్యాటక కేంద్రాలను తిలకించారు. వాటన్నిటిని ఎంతో విపులంగా సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు. న్యాయవృత్తిలో రాణిస్తున్న బాలాజీ తన కుమారుడ్ని సైతం అదే బాటలో పయనింపచేసేందుకు అమెరికాలో మాస్టర్ ఆఫ్ లా చదివించారు. మన దేశం నుంచి ఈ విద్యనభ్యసించే అతి కొద్ది మందిలో సాయి ఫణి సంతోష్ ఒకరు కావడం గమనార్హం కాగా దక్షిణ భారతదేశంలో ఈ యూనివర్సిటీకి ఎంపికైన విద్యార్థులు కేవలం నలుగురు మాత్రమే కావడం విశేషం. ఆ నలుగురిలో సంతోష్ ఒకరు కావడం మచిలీపట్నంకు ఎంతూ గర్వకారణమని ఈ సందర్భంగా వక్తలు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బాలాజీ మాట్లాడుతూ తన కుమారుడు సాయి ఫణీ సంతోష్ చదివిన బాలాజీ విద్యాలయంలో తనకు సన్మానం జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతిరోజు తనకు లభిస్తున్న పౌర సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు.

# కరెంటు చార్జీల బాదురుపై వైఎస్ఆర్ పార్టీ పోరుబాట



**విస్సన్నపేట డిసెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**తిరువూరు నియోజకవర్గంలో కరెంటు చార్జీల పెంపుపై వైఎస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమం భారీగా నిర్వహించింది.లక్ష్మీపురం సబ్ స్టేషన్ వద్ద భారీగా వైసిపి శ్రేణులను మోహరించి నిరసన తెలిపింది.గత ఎన్నికలలో విద్యుత్ చార్జీలు పెంచమని ప్రజలకు అబద్ధపు హామీలు ఆనాడు ప్రతిపక్ష నాయకుడు హామీలు ఇవ్వటం జరిగిందని మేనిఫెస్టోలో విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని హామీఇచ్చి నేడు ప్రజలపై 15 వేల కోట్ల భారం మోపారు అన్నారు.ఆరు నెలలో నిజస్వరూపం బట్టబయలైంది అని చెప్పారు.దేశ చరిత్రలో ఆరు నెలల లోపు ఏ ముఖ్యమంత్రి వేయని భారం ప్రజలపై మోపటం జరిగిందని గతంలో ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్తు చార్జీలు పెంచి తగ్గించాలని ఉద్యమం చేస్తున్న వారిపై కాల్పులు జరిపించి వారి ప్రాణాలు గలిలో కలిపిన చరిత్ర ఉన్నదన్నారు.విద్యుత్ చార్జీల బాదుడు చూసి వినియోగదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు అన్నారు.భవిష్యత్తులో కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు వారు చెప్పారు. అనంతరం విద్యుత్ కార్యాలయంలో ఏ డి రామకృష్ణకు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో విస్సన్నపేట ఏ కొండూరు తిరువూరు గంపలగూడెం మండలాల ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు- విజయవాడ ఆర్డీవో చైతన్య



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 27 (వార్తా ప్రభ ప్రతినిధి):–** భూ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని విజయవాడ ఆర్డీవో కె.చైతన్య అన్నారు. మండల పరిధిలోని జమీ నవే పోతవరం (కేతనకొండ) గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపుతామన్నారు. 1996లో ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాల్లో పూర్వీకుల నుంచి తమకు సంక్రమించేలా పేర్లు మార్పులు చేయాలని లబ్ధిదారులు సదస్సులో దరఖాస్తులు అందజేశారు. అనంతరం రీ సర్వేపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సదస్సులో తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గోపికా గీతం

(తిరుప్పావై)

**ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**
**పన్నెండవ పాశురం:**

"కనైత్తిళం కత్రెరుమై కన్రుక్కిరంగి
నినైత్తుములై వళియే నిన్రుపాల్ శోర
ననైత్తిలమ్ శేరాక్కుమ్ నర్ చెల్వన్ తంగాయ్
పనిత్తెలై వీళ నిన్ వాశల్ కడైపత్రి
శినత్తినాల్ తెన్నిలజ్జైక్కోమానైచెత్ర
మనత్తుక్కినియానై ప్పాడవుమ్ నీవాయ్ తిఱవాయ్
ఇనిత్త నెళున్దిరాయ్ ఈదెన్న పేరుఱక్కమ్
అనైత్తిల్లత్తారు మఱిన్దేలో రెమ్బావాయ్."

**వివరణ :**ఓ యాదవకలికీ!గోకులంలో గేదెలు తమ లేగదూడలను తలచుకొని, నిరాటంకంగా పాలు స్రవించి, ఆ గోపుల నివాసాలను పాలధారలతో నింపుతున్నాయి.ఈ గోకులం ఆ గోసంపదతో ఎంతో వైభవంగా ఉంది.అలాంటి ఆ యాదవ కుటుంబానికి స్వయాన తోబుట్టువు అయిన నీవు, ఇంకా నిద్రపోతున్నావా?మేము నీ ఇంటి ముందు నిలబడి, పైన మంచు కురుస్తున్నా సహించి, రామచంద్రుని గుణగణాలను స్తుతిస్తున్నాము.ఆయన తన శౌర్యంతో పది తలల రావణాసురుని మట్టుబెట్టాడు.మేము ఇక్కడ ఆయనను గానం చేస్తూ నీ సమాధానం కోసం వేచి ఉన్నాం.అయితే నీవేమో నోరు మెదపడం లేదు.ఇది ఎలాంటి మొద్దు నిద్ర!నీ నిద్ర గురించి గోకులంలో ప్రతీ ఒక్కరికీ తెలుసు.ఓ గొల్ల గోపికా!

ఇక నీ నిద్రను విడిచి మేల్కొని మనతో చేరి ఆ దివ్య సేవలో పాల్గొనవలసిన సమయం వచ్చింది.

**సందేశం:** ఈ పాశురం భక్తులను ఆధ్యాత్మిక మేల్కొలుపు కోసం పిలుస్తుంది.1. గోకులంలోని గేదెలు, గోపికలు ప్రకృతి యొక్క సంపూర్ణతను, దైవ భక్తిని ప్రతిబింబిస్తున్నాయి.2. భగవంతుని గుణగానంలో పాల్గొనడం మన ఆధ్యాత్మిక జీవనానికి ప్రేరణ.3. అలసత్వం విడిచి, భగవంతుని సేవలో నిమగ్నమవ్వడం వల్ల మనసు శాంతి మరియు దైవ అనుగ్రహం లభిస్తాయి.

ఓ యాదవ గోపికలారా! రండి, మనం కలిసి ఆ దివ్య సేవలో పాల్గొని, పరమానందాన్ని అనుభవిద్దాం!

ఆ పరమాత్మ స్మరణతో జీవితాన్ని సార్థకం చేసుకుందాం!

**ఆండాళ్ తిరువడిగలే శరణం**

రచయిత - వై.ఎస్. యాదవ్,
చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

## రైతు దినోత్సవం జరుపుకున్న నారాయణ స్కూల్ విద్యార్థులు



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ నారాయణ పాఠశాల విద్యార్థుల చేత రైతుల దినోత్సవం ఆనందంగా నిర్వహించారు. ఈ.చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ బుడుపుల హవీలా గ్రేస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ.చాంప్స్ జోనల్ కోఆర్డినేటర్ జి.లియోని పాల్గొని సమాజం లో రైతుల యొక్క ప్రాముఖ్యతను తెలియచేస్తూ,రైతు దేశానికీ వెన్నుముక్క అని వారు లేనిదే మన జీవనం కొనసాగించడం కష్టం అని అన్నారు. రైతుల కష్టం ఎంతో విలువ తెలుస్తుందని అన్నారు.నో ఫార్మర్ నో ఫుడ్ అనే నినాదం తో విద్యార్థులకు రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డి.సత్తి రెడ్డి ,పాఠశాల ప్రిన్సిపాల్ జి.ప్రవీణ్ కుమార్, ,ఉపాధ్యాయులు టి .మేఘన, ఎస్ .పల్లవి, జి.తేజశ్రీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనర్ పి.జయశ్రీ, ఏవో కే.శ్యాం ప్రసాద్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్పందించిన కాలుష్య నివారణ అధికారులు



**కాకినాడ రూరల్,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** పరిశ్రమల నుండి వస్తున్న దుర్వాసనపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాసిన లేఖపై కాలుష్యనియంత్రణ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. రమణయ్యపేట, సూర్యారావు పేట తదితర ప్రాంతాలలో ఉన్న నూనె శుద్ధి కర్మాగారాలను అధికారులు ముమ్మర తనిఖీలు గత వారం రోజులుగా చేపట్టారు. చిట్ట చివరకు దుర్గంధాన్ని వెదజల్లుతున్న కర్మాగారాన్ని గుర్తించి తగిన చర్యలు చేపడుతున్నట్లు కాలుష్య నియంత్రణ అధికారి రామచంద్ర మూర్తి జర్నలిస్టు మలిరెడ్డి ఫణీంద్రను శుక్రవారం కలిసి వివరించారు. ఈ సందర్భంగా రామచంద్ర మూర్తి మాట్లాడుతూ కాలుష్య కారక కర్మాగారం కార్యకలాపాల ను తాత్కాలికంగా నిలిపివేయడంతో దుర్గంధం అదుపులోకి వచ్చినట్లు చెప్పారు. ఈ కర్మాగారంపై తదుపరి చర్యలు కోసం ఉన్నతాధికార్ల కు నివేదిక పంపినట్లు కాలుష్యనియంత్రణ అధికారి రామచంద్రమూర్తి తెలిపినట్లు ఫణీంద్ర తెలిపారు.

## ఇంద్ర పార్క్ లో డిసెంబర్ 28 "యాదవ్ నిరాహార దీక్ష" వాయిదా



**హైదరాబాద్,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** దేశానికి రెండు పర్యాయాలుగా ప్రధానమంత్రిగా ఎనలేని సేవలు చేసి, పరమపదించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులు అందజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. డాక్టర్ మన్మోహన్ సింగ్ చేత రెండు పర్యాయాలుగా ప్రధానమంత్రి గా తన సేవలు అందించిన ఆ మహనీయుడనీ, వారు చనిపోయిన కారణంగా కేంద్రం ,రాష్ట్ర ప్రభుత్వాలు 7 రోజులు సంతాప దినాలు ప్రకటించడం మరియు ఆ మహనీయునికి నివాళులు అర్పిస్తూ డిసెంబర్ 28 న జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ లో చేపట్టిన యాదవుల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని వాయిదా వేస్తూ తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామని బీసీ నేత భేరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వాయిదా పడ్డందుకు అసౌకర్యానికి చింతిస్తూ త్వరలో తెలియజేసే తేదీకి మన యాదవులు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ కోరారు.

## మెప్మా ఆధ్వర్యంలోచేతి వృత్తుల ప్రదర్శన



**పెడన,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** మెప్మా మిషన్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారియొక్క ఆదేశాల ప్రకారం ది శుక్రవారం పెడన పురపాలక సంఘం వద్ద చేతి వృత్తుల ప్రదర్శన ఏర్పాటు చేశారు.మెప్మా విభాగం వారి ద్వారా మెప్మా స్వయం సహాయ సంఘాలతో ఏర్పాటు చేసిన అర్బన్ మహిళా మార్కెట్ (మెప్మా బజార్) లో పట్టణంలో ఉన్న మహిళలు తయారు చేయుచున్న చేతి ఉత్పత్తులను ప్రదర్శన అమ్మకాలు మార్కెటింగ్ ప్రోత్సాహాలు ఆన్లైన్ నెట్వర్క్ డిజిటల్ కామర్స్ ను కూడా ప్రోత్సహించాలని మెప్మా బజార్ ఏర్పాటు చేయడమైనదని మున్సిపల్ చైర్మన్ కటకం నాగ కుమారి ప్రసాద్ కమిషనర్ మన్నెం గోపాలరావు తెలిపారు.పట్టణంలో సుమారుగా 30 స్వయం సహాయక సంఘ సభ్యులతో వారి ఉత్పత్తులను వివిధ రకాల స్టాల్స్ లో ప్రదర్శించడం జరిగినది దీని ముఖ్య ఉద్దేశం భవిష్యత్తులో వారిని మహిళా పారిశ్రామికవేత్తలుగా మరియు వారి ఆదాయాన్ని రెట్టింపు చేయాలి అని మహిళా సాధికారత దిశగా నడిపించాలని ప్రతినెల మెప్మా బజార్ ద్వారా నైపుణ్యాలతో కూడిన జీవనోపాదులను పెంపొందించాలని ఈ మెప్మా అర్బన్ మహిళా మార్కెట్ ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ సిరివెళ్ల జయష్ టీఎంసీ భోగేశ్వర రావు సి ఓ వెంకటేశ్వరరావు సి ఓ నాగమ్మ మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ప్రకాశం తెలుగు భాష వికాసమే ధ్యేయం - డాక్టర్ మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** తెలుగు జాతి ప్రకాశం తెలుగు భాష వికాసం ధ్యేయంగా 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహిస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు, ఏపీ తొలి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 28, 29 తేదీల్లో విజయవాడ కేబీఎన్ కళాశాలలో ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కాకరపర్తి భావన్నారాయణ కళాశాల, కృష్ణాజిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మహాసభలను సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ప్రారంభిస్తారని తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ముఖ్య అతిధులుగా విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ప్రసిద్ధ కవులు, రచయితలకు తరలి రానున్నట్లు తెలిపారు. ఇప్పటికే 1,400 మంది రచయితలు ప్రతినిధులుగా తమ పేర్లు నమోదు చేయించుకున్నట్లు తెలిపారు. ఈ సభల్లో ప్రత్యేకించి యువ కవులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. దాదాపు 300 మంది యువ కవులు, విద్యార్థులు ఈ సభలో పాల్గొని తమకున్న కవితాశక్తిని పెంపొందించుకోనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై యువ కవుల సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని బుద్ధప్రసాద్ కోరారు.



**అంతర్జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత ఎన్.రఘునాథ్ యాదవ్ ని సత్కరిస్తున్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కొండారెడ్డి పల్లి శేఖర్ పంతులు, లింగందాన వెంకటేష్,ఎన్. సంతోష్ యాదవ్, రాఘవేందర్ యాదవ్,మల్లేష్ తదితరులు**

**-షాద్‌నగర్,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :**

## విద్యార్థులు ఉత్తమ పరిశోధకులుగా రాణించాలి - డాక్టర్ ఎ మట్టారెడ్డి




**కాకినాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) బివిస్సీ,ఎమ్మెస్సీ మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఈవెంట్ " మైక్రో ఫీస్టా 2024" ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. సూక్ష్మజీవ శాస్త్ర వ్యవస్థాపకులు, వ్యాధులకు కారణం సూక్ష్మక్రిములని కనుగొని రోగ నివారణకు బాటలు వేసిన ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్ 203వ జయంతి సందర్భంగా ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో " మైక్రో ఫీస్టా 2024" కార్యక్రమం ఘనంగా జరిగింది.లూయీ పాశ్చర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వలన,ప్రార్థన గీతంతో ప్రారంభమైన ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ .నాయుడు మాట్లాడుతూ లూయీ పాశ్చర్ జీవశాస్త్ర రంగంలో చేసిన సేవను కొనియాడారు. ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలలలో మైక్రో బయాలజీ కోర్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు పాఠ్య ప్రణాళికతో పాటు పరిశోధనకు ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు.అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన ప్రయోగశాలలో విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకుంటున్నారని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండా డిగ్రీతో పాటు ప్రతీ విద్యార్థికి ఉద్యోగం వచ్చే దిశగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నన్నయ యూనివర్సిటీ డీన్ , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎ. మట్టారెడ్డి మాట్లాడుతూ సూక్ష్మజీవ శాస్త్రంలో అత్యుత్తమ అవకాశాలు ఉన్నాయని అన్నారు. మొదటిసారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను కనుకొనడమే కాకుండా, సూక్ష్మజీవ శాస్త్రంలో లూయీ పాశ్చర్ చేసిన సేవను కొనియాడారు. విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మానవ జీవన విధానానికి సూక్ష్మజీవ శాస్త్రంతో ముడిపడి ఉన్న అనుబంధాన్ని తెలిపారు.మానవుడు ప్రకృతికి దగ్గరగా జీవించాలని అన్నారు. విద్యార్థులు ఉత్తమ పరిశోధకులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. ఈ విధమైన సదస్సులు కొత్త ఆలోచనలకు, పరిశోధనలకు మార్గదర్శకమవుతాయని తెలిపారు. ఈ సదస్సును నిర్వహించిన మైక్రో బయాలజీ విభాగానికి అభినందనలు తెలిపారు. తదుపరి ఉత్తమ ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థులను డాక్టర్ మట్టా రెడ్డి అభినందించారు. విద్యార్థులు రూపొందించిన వ్యాక్సిన్స్ మ్యాగజైన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు డైరెక్టర్ డాక్టర్ నాయుడు జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మైక్రో బయాలజీ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జి మూర్తి, మైక్రో బయాలజీ విభాగాధిపతి వి.అనిల్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ బి. శ్రీను,డాక్టర్ కె.నరసింహమూర్తి, అధ్యాపకులు మాధవి రత్న ప్రియ, సుభాషిని, అలీ తదితర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గా షేక్ నవాబ్ జాని

- జిల్లా ప్రధాన కార్యదర్శి గా రెండోసారి ఎన్నికైన సోల రాఘవ రాజు
- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోసూరి రాజశేఖర్ ఎన్నిక






**జి.కొండూరు,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయ సంఘం పి ఆర్ టి యు (PRTU) ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గా షేక్ నవాబ్ జాని,జిల్లా ప్రధాన కార్యదర్శి గా సోల రాఘవ రాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోసూరి రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మండల కేంద్రమైన జి కొండూరు గ్రామ శివారు సెంట్ జోసెఫ్ యూపీ స్కూల్లో ఈ నెల 26వ తేదీ గురువారం PRTU (పి ఆర్ టి యు) ఎన్టీఆర్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు షేక్ నవాబు జానీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట కృష్ణయ్య, పత్రిక సంపాదకులు గడ్డం నారాయణరావు హాజరయ్యారు.ఈ కౌన్సిల్ సమావేశం లో ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు.రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కాలేజీలు రాబోతున్నట్లు ప్రకటించడం జరిగిందని, అలాగే ప్రాథమికోన్నత పాఠశాలల్లో కొన్ని తగ్గిస్తున్నారని, 117 జీవోను రద్దు చేస్తున్నారని, పాఠశాలలకు వచ్చే విద్యార్థిని విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించే యోచంలో ప్రభుత్వం ఉన్నట్లు తెలియజేశారు.అనంతరం పి ఆర్ టి యు జిల్లా నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పెద్దిబోయిన శ్రీనివాసరావు వ్యవహరించారు.నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా షేక్ నవాబ్ జానీ, సోలా రాఘవ రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోసూరు రాజశేఖర్ ఎన్నికయ్యారు.

**పి ఆర్ టి యు ని అగ్రస్థానంలో నిలబడతాం :** నూతనంగా ఎన్నికయిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో ముందుంటామని, జిల్లాలో పి ఆర్ టి యు ని అగ్రస్థానంలో నిలబడతామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కౌన్సిలర్లు, రాష్ట్ర కార్యదర్శులు,అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

- ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపిన వ్యక్తి మన్మోహన్ సింగ్
- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం మన్మోహన్ సింగ్ మృతి పట్ల తన ప్రఘాడ సంతాపం తెలుపారు. తన మేధాశక్తితో దేశాన్ని ముందుకు నడిపిన ధీరుడు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాది మంది శ్రామికులకు ఉపాధి కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని, రైతు చదువుకోవాలని ఆకాంక్షించిన మహోన్నత వ్యక్తి అని, వారి మరణం భారతదేశానికి తీరనిలోటని అన్నారు. తన ఆర్థిక సంస్కరణల ద్వారా భారతదేశాన్ని అన్ని విధాల అభివృద్ధి, ప్రగతి పథంలో పయనింపచేసిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని అభివర్ణించారు. 33 సంవత్సరాల పాటు రాజ్యసభ సభ్యునిగా, 10 సంవత్సరాల పాటు భారతదేశ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా , అనేక ఆర్థిక రంగాల్లో బాధ్యతలు నిర్వహించి, ఆయా పదవులకే వన్నె తెచ్చిన ఆర్థిక మాంత్రికుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. మన్మోహన్ సింగ్ గారి ఆత్మకు శాంతి కలగాలని అశోక్ రెడ్డి భగవంతుణ్ణి ప్రార్థించారు.

## విద్యుత్ బిల్లులు దగ్ధం చేస్తూ సిపిఎం నిరసన




**ఆగిరిపల్లి, డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం లో సిపిఎం పార్టీ అధ్వ ర్యంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దని ,ప్రజలపై మోపిన ట్రూ ఆఫ్ ఛార్జ్ లను తగ్గించాలని ,కొవ్వోతులను వెలిగించి , అనంతరం కరెంటు బిల్లుల ను దగ్ధము చెస్తూ నిరసన కార్యక్రమము చెయ్యటం జరిగింది. ఆగిరిపల్లి నుండి ఈదులగూడెం నూజివీ డు వెళ్లే రహదారి రోడ్లు సరిలేక ఇక్కడి ప్రజలు ,వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారని తక్షణమే రొడ్ల నిర్మాణం చేపట్టాలని, మరమత్తులు చేయించాలని సిపిఎం మండల కార్యదర్శి చాకిరి శివనాగరాజు గారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆగిరిపల్లి సిపిఎం పార్టీ మండలకమిటి సభ్యుడు ముత్యాల నరేశ్ ,ఎం.శుభకర్ ,ఎం .స్టాలిన్ ,ఏసోబు ,శ్రీను ,రాంబాబు ,భూషణం ,బాలు ,తదితరులు పల్గున్నారు .

## ఈ నెల 28న విజయవాడలో మెగా వికసిత్ భారత్ జాబ్‌మేళా

- యువత సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** ఈ నెల 28న శనివారం విజయవాడ, మొగల్రాజపురంలోని వీరమాచనేని పెద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెగా వికసిత్ భారత్ జాబ్ మేళా జరుగుతుందని.. యువత ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి స్కూల్ ప్రాంగణంలో జాబ్ మేళాకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యువతకు సుస్థిర ఉపాధినిచ్చే ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తిచేసిన అర్హత ఉన్నవారికి వివిధ కంపెనీలు ఉద్యోగాలు కల్పించనున్నట్లు వివరించారు. దాదాపు మూడువేల ఖాళీలు అందుబాటులో ఉన్నాయని, 50కి పైగా సంస్థలు ఇందులు పాల్గొంటాయని, ఔత్సాహిక అభ్యర్థులు https://vikasajobs.com /jobmela_register.php?idR690 లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 77993 76111, 82974 00777 నంబర్లకు ఫోన్ చేయొచ్చని, సద్వినియోగం చేసుకునేందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని వికాస పీడీ కె.లచ్చారావు తెలిపారు. ఏర్పాట్ల పరిశీలనలో కలెక్టర్ వెంట విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత నడికూడ రఘునాథ్ యాదవ్ కు సన్మానం



**షాద్ నగర్,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ సేవారత్న అవార్డు గ్రహీతను అఖిలభారత యాదవ మహాసభ షాద్ నగర్ తాలూకా నాయకులు స్థానిక యాదవ సంఘ కార్యాలయంలో నడికూడ రఘునాథ్ యాదవ్ ను ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం బలోపేతంతో పాటు... సమాజంలో ఎంతో కొంత మనం సంపాదించిన దాంట్లో సాయం చేయడంలోనే నిజమైన మానవత్వం కలిగి ఉంటుందని,నడికుడ రఘునాథ్ యాదవ్ చేస్తున్న సమాజ సేవకు తోడ్పాటును అందిస్తామని,వారు వేసే ప్రతి అడుగులకు మా యొక్క సహాయ సహకారాలు కల్పిస్తామని, ఇంతటి గొప్ప సేవా పురస్కారాన్ని అందుకోవడం నిజంగా షాద్ నగర్ నియోజకవర్గం యాదవులమంతా గర్వపడుతున్నామని అన్నారు. రఘునాథ్ యాదవ్ ముమ్ముందు బీద, మధ్యతరగతి కుటుంబాలకు సేవలందిస్తూ మరెన్నో అత్యున్నత పురస్కారాలు అందుకోవాలని కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నె నారాయణ యాదవ్,కొందుర్గు మండల అధ్యక్షులు బుయ్యని రవీందర్ యాదవ్,కాగుల పరంధాములు యాదవ్,కాగుల రఘు యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్,ముట్పూర్ శివలింగం యాదవ్,తంగళ్ళపల్లి వెంకటేష్ యాదవ్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## చెన్నారావు పాలెం లో రెవెన్యూ సదస్సు



**వీరులపాడు,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** వీరులపాడు మండలంలో చెన్నారావు పాలెం రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రెవెన్యూ సదస్సు లో రైతుల తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా వీరులపాడు ఎమ్మార్వో షేక్ హుస్సేన్ కోరారు. శుక్రవారం చెన్నారావు పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సులో రెవెన్యూ సిబ్బంది సచివాలయం సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో జీవనోపాతుల జాతర

**పెడన,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న మహిళా సంఘాల సభ్యుల జీవనోపాదుల జాతర – 100 రోజుల ప్రణాళిక కార్యాచరణలో భాగంగా పెడన మునిసిపాలిటీ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ – మెప్మా వారి ఆధ్వర్యంలో సర్వీసు ప్రొవైడర్లు గుర్తింపు రిజిస్ట్రేషన్ ఆన్బోర్డింగ్ వర్క్ ఆర్డర్ మేనేజ్మెంట్ సిస్టం జీవనోపాధి కలిగిన వారికి శుక్రవారం నాడు ప్రెస్ నోట్ ద్వారా నోటిఫికేషన్ సమాచారం జరిచేసారు.శనివారం ఉదయం 11.00 గంటల నుండి 30 వతేది సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ కొరకు పెడన మునిసిపల్ ఆఫీసు లో మెప్మా సెక్షన్ యందు దరఖాస్తు స్వీకరణ జరుగుతుందని తెలిపారు. పెడన పట్టణ ప్రజలకు ఈ ప్రెస్ నోట్ ద్వారా జీవనోపాదుల జాతరలో భాగంగా జీవనోపాదులైన బ్యూటీషియన్స్ కు సంబంధించి (స్త్రీలు పురుషులు) మిగతా పురుషులకు సంబంధించిన సర్వీసు ప్రొవైడ ర్లు అయిన ఎలక్ట్రిషియన్స్ కార్పెంటర్ ప్లంబర్ ఏ.సి రిపేరి ఫ్రిజ్ రిపేరి వాటర్ ప్యూరిఫైడ్ వర్క్బ గ్రీసర్ వర్క్బ వాషింగ్ మెషిన్ టి.వి రిపేర్ ఇన్స్టాలేషన్ పనులకు సంబంధించిన జీవనోపాదుల ను జీవనోపాధి కలిగిన వారు వారి యొక్క అదనపు కుటుంబ ఆదాయాన్ని పెంపొందించుకొనుటకు అవకాశం కల్పించడమైనది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## చందన అలంకరణలో స్వామివారికి విశేష పూజలు



**చల్లపల్లి/అవనిగడ్డ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** చల్లపల్లిలోని శ్రీ గరుడ ఆంజనేయ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా చందనాలంకారంతో స్వామివారిని అలంకరించారు. తులసి దళాలతో అర్చన చేసి విశేష అలంకరణ చేశారు. ఆలయ అర్చకులు బృందావనం ధన్వంతరాచార్యులు పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని, గోదాదేవిని దర్శించుకున్నారు.

## నిజాయితీ గల రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** హెడ్ మాస్టర్ లూథర్ పాల్ భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి పదవికి వన్నె తెచ్చారని ఎన్నో ఆర్థిక సంస్కరణలకు పునాది వేశారని జిల్లా పరిషత్ హై స్కూల్ రేమల్లె ప్రధానోపాధ్యాయులు ఎన్ లోదర్ పాల్ తెలుపుతూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ దేశం నిజాయితీ నిబద్ధతగల నాయకుడిని కోల్పోయిందని ఆయన జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు డి వెంకటేశ్వరరావు మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని విద్యార్థుల చేత మౌనం పాటింప చేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులుఎన్ సువర్చలాదేవి, కె.వి కుమారి, టి శ్రీ లక్ష్మి, డి పార్థసారథి, తదితరులు పాల్గొని డాక్టర్ మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించారు.

# సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం అయ్యే వరకు రెవిన్యూ సదస్సుల నిర్వహణ

● పెదపాలపర్రు సదస్సులో రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా ● రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 1.35 లక్షల ధరఖాస్తుల స్వీకరణ ● న్యాయ సమ్మతం కాని 22ఎ చేర్పులకు మినహాయింపు ఇస్తాం




**ముదినేపల్లి,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** రెవిన్యూ సదస్సులకు కాలపరిమితి ఏమీ లేదని, రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలు పూర్తి స్థాయి లో పరిష్కారం అయ్యే వరకు సదస్సులను నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రెవిన్యూ శాఖ (భూపరిపాలన, సర్వే సెటిల్ మెంట్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, విపత్తుల నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సుల ద్వారా 1.35 లక్షల ధరఖాస్తులు వచ్చాయన్నారు. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కైకలూరు నియోజకవర్గ స్థాయి రెవిన్యూ సదస్సుకు సిసోడియా ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ రెవిన్యూ పరమైన అంశాలలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు సదస్సుల నిర్వహణతో వాటికి పూర్తి స్థాయి పరిష్కారం చూపాలని అదేశించారు. వాస్తవ సరిస్థితులకు భిన్నంగా పలు చోట్ల భూములను 22ఎలో పేర్కొన్న విషయం కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, వాటిని తప్పనిసరిగా సరిచేస్తామని వివరించారు. న్యాయ స్థానాలలో ఉన్న అంశాలను రెవిన్యూ సదస్సులు పరిష్కరించబోవని సిసోడియా స్పష్టం చేసారు. లోపభూయిష్టమైన సర్వే కారణంగా పలు గ్రామాలలో తప్పులు దొర్లాయని, వాటిని సరిచేసేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. సదస్సులలో ఇచ్చే అర్జీలకు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, ఇందుకోసం ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని పేర్కొన్నారు. కైకలూరు శాసన సభ్యుడు కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రభుత్వం నిర్వహిస్తున్న సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని వైవాక భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. సంవత్సరాల తరబడి శిస్తు చెల్లిస్తూ, అనుభవదారులుగా ఉన్నప్పటికీ వారు యజమానులు కాలేకపోతున్నారని వివరించారు. కోల్లేటి భూముల విషయంలో స్థానికుల ఆందోళనను గుర్తించాలన్నారు. గ్రామస్తులు పలువురు తమ సమస్యలను సిసోడియా దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ కాలంలో చేపట్టిన రీసర్వే కారణంగా పలు భూములకు సంయిక్త ఎల్ పిఎంలు జారీ చేసారని, ఫలితంగా భూ యజమానుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొందని ఆవేదన వక్తం చేసారు. గ్రామంలోని పట్టాభూములను గ్రామ కంఠం భూములతో కలిపి వేయటం వల్ల ఇబ్బందులు నెలకొన్నాయన్నారు. ఏలూరు జిల్లా సంయిక్త కలెక్టర్ ధాత్రి రెడ్డి, ఏలూరు ఆర్డిఓ అంబరీష్, ముదినేపల్లి తాహసీల్దార్ సుబానీ, ఎండిఓ వై రామకృష్ణ, ఏలూరు డిఐఓఎస్ టివివిఎస్ రమణ, మండల సర్వేసర్ రాజశేఖర్ రెడ్డి, గుడివాడ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ చళ్ళగుళ్ల శోభనాద్రి చౌదరి, పెదపాలపర్రు గ్రామ సర్పంచ్ ఘంటా రాకేష్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమ్మిళిత వృద్ధి సాధనలో బ్యాంకులు కీలకపాత్ర పోషించాలి

● బ్యాంకుల వారీగా లక్ష్యాలు చేరుకునేందుకు కృషిచేయాలి ● వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల అన్ని పరామితుల్లో పురోగతి కీలకం ● పీఎం విశ్వకర్మ యోజన, సూర్య ఘర్ యోజనలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి ● రుణ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలి ● డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమావేశంలో బ్యాంకర్లతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్ర ఏ 2047 సాకారం దిశగా అమలుచేస్తున్న ప్రణాళికలు మంచి ఫలితాలు ఇవ్వడంలో, అన్ని రంగాల్లోనూ 15 శాతం సుస్థిర, సమ్మిళిత వృద్ధి సాధనలో బ్యాంకులు కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో లీడ్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశం (డీఎల్ఆర్‌సీ) జరిగింది. ఈ సమావేశంలో వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధన, వ్యవసాయం, ఎంఎస్ఎంఈబీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు-బ్యాంకు లింకేజీ, ఆర్థిక సాక్షరత కార్యక్రమాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన అంశాల్లో పురోగతి తదితరాలపై చర్చించారు. తొలుత ఎల్‌డీఎం జిల్లాలో బ్యాంకింగ్ రంగ పురోగతిని వివరించారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 92, సెమీ అర్బన్‌లో 125, అర్బన్-మెట్రోలో 331 మొత్తం 548 బ్యాంకు బ్రాంచులు ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా మొత్తం డిపాజిట్లు, అడ్వాన్సులుబీ ఎస్‌హెచ్‌జీలకు అడ్వాన్సులు, కీలక బ్యాంకింగ్ సూచికల్లో పురోగతిని వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సర వార్షిక రుణ ప్రణాళికలో 2024, సెప్టెంబర్ 30 నాటికి ప్రాధాన్య రంగంలో 60.63 శాతం, ప్రాధాన్యేతర రంగంలో 79.27 శాతం మేర లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. మొత్తంమీద రూ. 73 వేల కోట్ల లక్ష్యానికి సంబంధించి 72.38 శాతం మేర సాధించడం జరిగిందని.. బ్యాంకులు వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకునేందుకు కృషిచేయాలని.. వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల అన్ని పరామితుల్లో పురోగతి కీలకమని, పీఎం విశ్వకర్మ యోజన, సూర్య ఘర్ యోజనలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. రుణ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడంలో బ్యాంకులది కీలకపాత్ర అని.. ప్రభుత్వ ప్రాధాన్యతల ఆధారంగా బ్యాంకులు, బ్రాంచ్‌ల వారీగా లక్ష్యాల సాధనకు కృషిచేయాలని సూచించారు. కౌలు రైతుల సీసీఆర్‌సీ కార్డులతో పాటు పశు సంవర్ధక శాఖ కేసీసీలపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌ఎస్‌ఈటీఐ) ద్వారా బ్యాంకుల సహకారంతో సోలార్ ప్యానెళ్ల నిర్వహణ, మరమ్మతులపై యువతకు స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పీఎం సూర్యఘర్ యోజన ద్వారా ఇన్‌స్టలేషన్స్ పెరగనున్న నేపథ్యంలో సంబంధిత రంగంలో మానవ వనరుల కొరత లేకుండా ఈ ప్రయత్నం దోహదపడుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాలను భాగం చేయాలని కలెక్టర్ సూచించారు. పీఎంఈజీపీ, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్రా యోజన, ఆత్మనిర్భర్-పీఎం స్వానిధి, ఏపీ టిడ్కో-పీఎంఏవై (అర్బన్) తదితరాలపైనా సమావేశంలో చర్చించి కలెక్టర్ సూచనలు చేశారు. సమావేశంలో డీసీసీ కన్వీనర్ ఎం.శ్రీధర్, ఆర్‌బీఐ మేనేజర్ నాగ ప్రవీణ్, నాబార్డు డీడీఎం మిలింద్ చౌసాల్కర్, ఎల్‌డీఎం కె.ప్రియాంక, ఆర్‌ఎస్‌ఈటీఐ డైరెక్టర్ మల్లిఖార్జున్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, పశు సంవర్ధక అధికారి ఎం.హనుమంతరావు, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆఫీసుల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో ఏర్పాటు చేయాలి..

● గుడివాడ జనసేన ఇన్ఛార్జి బూరగడ్డ శ్రీకాంత్




**గుడివాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ఆదేశాలు కనుగుణంగా గుడివాడ లోని ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలు ఏర్పాటు చేయాలని గుడివాడ జనసేన పార్టీ ఇన్ఛార్జి బూరగడ్డ శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. అధికారులు అవకాశం ఇస్తే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జనసేన తరపున తామే పవన్ కళ్యాణ్ చిత్రపటాలు అందిస్తామని శ్రీకాంత్ ప్రకటించారు. గుడివాడ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ కు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని శ్రీకాంత్ మరియు జనసేన నాయకులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, పార్టీ నాయకులు వేమూరి త్రినాథ్ , సీతారాం, వై శ్రీనివాస రావు, కోసూరి ఆంజనేయులు, నాగూర్ భాషా, గునుకుల వినోద్, వెంకటేష్, సాయి పవన్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**యలవర్తి చేతుల మీదుగా క్యాలెండరు ఆవిష్కరణ.. :** శుక్రవారం ఉదయం NTR స్టేడియం నందు, ఉదయం 11 గంటలకు NTR స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు చేతులు మీదుగా క్యాలెండరు ఆవిష్కరణ.. కార్యక్రమం గుడివాడ జనసేన ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, ఎ. శ్రీనివాస రావు, కోసూరి ఆంజనేయులు, నాగూర్ భాషా, గునుకుల వినోద్, నిల్ల సాయి కృష్ణ, సాయి పవన్, వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన అప్స డెమొక్రటిక్ అసోసియేషన్

● గుడివాడ డివిజన్ గేమ్స్ & స్పోర్ట్స్ మీట్ 2024..




**గుడివాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** శుక్రవారం ఉదయం 10 గంటలకు అప్స డెమొక్రటిక్ అసోసియేషన్, గుడివాడ డివిజన్ గేమ్స్ & స్పోర్ట్స్ మీట్ 2024 ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ శ్రీ యలవర్తి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ కిలారపు రంగ ప్రసాద్ లు పాల్గొని ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ పోటీలలో గుడివాడ గుడ్లవల్లేరు, పామర్రు, నందివాడ, మండలాల ఎంఈఓ లు మరియు 33 ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు, 33 రకాల ఈవెంట్లు, సబ్ జూనియర్, జూనియర్స్, సీనియర్స్, మూడు రకాల విభాగాలలో.. 1300 మంది విద్యార్థులు విద్యార్థులు.. 30 మంది పిఈటిలు పాల్గొంటున్నారు. కాగ ప్రారంభోత్సవ కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షులు అర్జా ప్రసాద్, కృష్ణాజిల్లా అధ్యక్షులు పుట్టి రామచంద్రశేఖర్, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కమిటీ నిమ్మగడ్డ శివశంకర్, విద్యా వికాస్ సాంబశివరావు, ఏఎన్ఎం రెడ్డి, ఉషోదయ రఫీ, విద్యాలయ భాస్కరరావు, సజ్జ అనిల్ కుమార్, అర్జా వెంకటేశ్వరావు, కార్యదర్శి లింగమనేని జగదీష్, కోశాధికారి లంకపల్లి శ్రీనివాస్, మసిముక్కు నరసింహారావు, సత్యనారాయణ మరియు ప్రియదర్శిని చిల్డ్రన్స్ కాన్వెంట్ మాజీ ప్రిన్సిపల్ వెంపల అప్పారావు, ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఫౌండర్ అధ్యక్షులు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, 2025 వాకర్స్ గవర్నర్ సనక సుబ్బారావు, కోన రామారావు, పొన్నూరు సత్యనారాయణ, మరియు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మానవతా గుడివాడ వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ క్లాసులు ..

● మెరిట్ విద్యార్థినీ విద్యార్థులకు మెమోంటోలు, ప్రశంసా పత్రములతో పాటు నగదు బహుమతులు..




**గుడివాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** శుక్రవారం సాయంత్రం నందివాడ హై స్కూల్ నందు 9, 10 తరగతులకు మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ క్లాసులు నిర్వహించి వ్యక్తిత్వము వికాసము మరియు భవిష్యత్తు కోర్సుల గురించి తెలియజేసి ఏ కోర్సులు చదవాల వివరించి.. అంతేకాకుండా 9, 10 మరియు ఇంటర్మీడియట్ క్లాసులలో మార్కులను బట్టి ప్రథమ ద్వితీయ స్థానములు సాధించిన విద్యార్థులకు మెమోంటోలు, ప్రశంసా పత్రములు, ప్రథమ స్థానం సాధించిన వారికి 500 రూపాయలు, ద్వితీయ స్థానము సాధించిన వారికి 300 రూపాయలు చొప్పున అందించడమైనది. మొత్తము ఆరు ప్రైజులు ఇవ్వడం మైనది. ముందుగా ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రెసిడెంటు దండమూడి జయలక్ష్మి, కెరీర్ గైడెన్స్ డైరెక్టర్ దండమూడి సీతారామస్వామి లు కెరీర్ గైడెన్స్ మీద ప్రసంగించారు. ఈ క్రమంలో సంస్థ ప్రెసిడెంట్ చైర్మన్ కూడా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ చైర్మన్ వేణుగోపాలరావు, ప్రెసిడెంట్ అన్నపరెడ్డి గోపి రెడ్డి, సెక్రటరీ నందమూరి పద్మజ, సంస్థ కార్యవర్గ సభ్యులు ఘంటసాల రామకృష్ణ, లక్ష్మయ్య లు పాల్గొనగా.. హై స్కూల్ హెడ్ మాస్టర్, ఇతర టీచర్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# మాట తప్పిన చంద్రబాబు..

● వైసిపి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు మండలి




**గుడివాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** విద్యుత్ బిల్లులపై సర్చార్జీల మోత మోగిస్తున్నారని అధికారంలోకి వస్తే చార్జీలను తగ్గించి.. పేద ప్రజలపై పడుతున్న భారాలను తగ్గిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం దానికి విరుద్ధంగా విద్యుత్ చార్జీలను భారీగా పెంచడం జరిగిందని వైఎస్ఆర్సిపి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మండలి హనుమంత రావు మండిపడ్డారు. శుక్రవారం విద్యుత్ చార్జీల పెంపుపై వైఎస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించి సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి హనుమంతరావు మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చిన తర్వాత ఒక మాటలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం పరిపాలన పక్కనపెట్టి కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని ఇటువంటి చర్యలు సరికాదంటూ అయినా మండిపడ్డారు. ఆరు నెలల కాలవ్యవధిలోని కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓటు వేశామా అని ప్రజలు తలలు పట్టుకునేలా పరిపాలన రాష్ట్రంలో సాగుతుందంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు పాలేటి చంటి, సయ్యద్, బాజీ భాషా, గంట సురేష్, గొర్ల రామకృష్ణ, దుడ్డు చిన్న తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ వారి ఆధ్వర్యంలో 9వ జత నేత్రాలు సేకరణ



**గుడివాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** వాసవి క్లబ్ కపుల్స్ ఆఫ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో 9వ జత నేత్రాలు సేకరించినట్లు నేత్రదానం ప్రోత్సాహకులు గాదే మోహన్‌బాబు తెలియజేశారు. పెదపారుపూడి మండలం, భూషణగుళ్ళ వాస్తవ్యులు ఆలమూరి జయ సాయిబాబు (55) శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో కన్నుమూశారు. వారి అక్కయ్య అంజమ్మ వారి కుటుంబ సభ్యులైన ఆలమూరు శ్రీనివాసరావు అంగీకారంతో నేత్రదానం ప్రోత్సాహకులు గాదే మోహన్ బాబు ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ టెక్నీషియన్ మహేష్ ద్వారా కార్నియలు సేకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నేలి శెట్టి శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు నారాయణ నాగేంద్రం పాల్గొన్నారు. ఇంతటి మహెూత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి వాసవి క్లబ్ కపుల్స్ వారిని తాతా రజిని కుమారి మరియు జిల్లా గవర్నర్ అన్నం సాయి సునీత లు ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రగతి పూర్వ అధ్యక్షుడు సనక సుబ్బారావు పుట్టినరోజు వేడుకలు..




**గుడివాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** గురువారం లైన్స్ క్లబ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో క్లబ్ సీనియర్ సభ్యుడు మరియు పూర్వాధ్యక్షులు సనక సుబ్బారావు కి క్లబ్ సభ్యులు మరియు ప్రణవాశ్రమ చాత్రాలయ విద్యార్థుల నడుమ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సుబ్బారావు చాత్రాలయ విద్యార్థులకు 50 కేజీల బియ్యం మరియు క్లబ్ సభ్యులకు, హాస్టల్ విద్యార్థులకు అల్పాహారాన్ని కూడా అందజేస్తూ.. తన పుట్టినరోజుకు హాజరైన క్లబ్ సభ్యులకు మరియు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నల్లూరి శేషగిరిరావు, కోశాధికారి రవికుమార్, RC ఉపద్రక్ష రాంబాబు, మనోజ్ కుమార్ జైన్, రామదేని వేణుబాబు, మల్లంపల్లి వెంకట్రావు,ే. రవీంద్రనాథ్, ్రా. నాంచారయ్య. వీ. వీర శేఖర్, ఖఎ రమణ, కృష్ణరాజు, సురేంద్ర, వరప్రసాద్, పామర్తి కేశవరావు ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# కేన్సర్ బాధితుడికి నాని ఎన్.బి.యువ శక్తి టీమ్ ఆర్థిక సాయం

**కాకినాడ,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :** గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నటువంటి ఎం.సత్తిబాబుకు నాని ఎన్.బి.యువ శక్తి తరపున రూ. 25వేలు, నిత్యవసర వస్తువులను అందచేయడం జరిగింది,డాక్టర్ కొమ్మన తాతారావు మందులు ఉచితంగా అందజేయడం జరిగింది ఇందులో భాగంగా నాని ఎన్.బి.యువశక్తి సభ్యులు గౌరవ సలహాదారులు కొమ్మన తాతారావు, చైర్మన్ వెదురుపావులూరి నాని, వైస్ చైర్మన్ మెల్లిపాక నాగ సత్యనారాయణ ( నాగబాబు), వడ్డాది ధరణి ప్రధాన కార్యదర్శి జాయింట్ సెక్రెటరీ పట్నాల శ్రీనివాసు( వేలంగి శ్రీను), పసుపులేటి నారాయణ, విజయవాడ వాస్తవ్యులు నరసింహారావు,మేక శ్రీరామ్ నాని ఎన్. బి.యువశక్తి టీం తరపున పిలుపునివ్వగా ఆర్థికంగా సహాయం అందించిన ప్రతి ఒక్కరికి,నాని ఎన్.బి.యువశక్తి సంస్థ చైర్మన్ వెదురుపాలూరి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది లక్ష్మీ గణేష్ బాధితుడిని పరామర్శించి ధైర్యం చెప్పారు.



ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనవరి 11 న తిరుపతిలో సంఘం డైరీ ఆవిష్కరణ పోస్టర్ నీ విడుదల చేసిన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అద్యక్షులు జి.కె.వీరభద్రయ్య, ప్రధాన కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ, ఏ.పి.ఈ.డి.సి.ఎల్.కంపెనీ ప్రెసిడెంట్ కె గంగాధర రావు, మురళీమోహన్,వి.టి.పి.ఎస్. బ్రాంచ్ సెక్రెటరీ ఎస్. శ్రీహరి,ఏం. దుర్గా ప్రసాద్, డొక్కు సుబ్బారావు, జెడ్ వి గణేశ్వరరావు తదితరులు పాల్గొన్న చిత్రం
-తిరుపతి,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :



జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ సెక్రటరీ జనరల్ మద్దుల వెంకట కోటయ్య యాదవ్
-గుంటూరు,డిసెంబర్ 27 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188